కర్నూలు | నంద్యాల
వార్త
23 ఆగస్టు 2025 శనివారం పేజీలు 4

## జిల్లాలో పారిశ్రామిక ప్రగతి : జిల్లా కలెక్టర్



**కర్నూలు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** జిల్లా పారిశ్రామికంగా గణనీయమైన ప్రగతి సాధిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్ 2024 కు సంబంధించి పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు హబ్ లో 5 వేల ఎకరాల్లో జైరాజ్ ఇస్పాత్, రిలయన్స్, అగస్త్యా, డ్రోన్స్ హబ్ తదితర కంపెనీలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.ఈ పరిశ్రమల ద్వారా వేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. పారిశ్రామిక హబ్ కు నీటి సరఫరా పనులు కూడా 80 శాతం పూర్తయ్యాయని, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా మంత్రి టి.జి.భరత్ పరిశ్రమల శాఖకు మంత్రిగా ఉన్నందున, వారి కృషి వల్ల కూడా జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధ్యమవుతోందని కలెక్టర్ తెలిపారు.సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. రెవెన్యూ, ఎలక్ట్రికల్, బాయిలర్స్, పొల్యూషన్ కంట్రోల్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, లేబర్, అగ్నిమాపక శాఖ తదితర 18 శాఖలకు సంబంధించి గడువు లోపు అనుమతులు మంజూరుచేస్తున్నామని తెలిపారు.. బిజినెస్ రీఫార్మ్ యాక్షన్ ప్లాన్ 20 24 కు సంబంధించి 435 రిక మండేషన్స్ తో కేంద్ర ప్రభుత్వ సంస్థ డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఇండస్ట్రీ మరియు ఇంటర్నల్ ట్రేడ్( డిపిఐఐటి) వారి ద్వారా ఫీడ్బ్యాక్ సర్వే నిర్వహిస్తోందని,రాష్ట్ర ప్రభుత్వ సేవలను పొందుతున్న పారిశ్రామిక సంస్థలు ఫోన్, ఐ వి ఆర్ ఎస్, వాట్సప్ తదితర పద్ధతుల ద్వారా అడిగే ప్రశ్నలకు తమ ఫీడ్ బ్యాక్ ను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు. సమావేశంలో జిఎం ఇండస్ట్రీస్ జవహర్ బాబు, డిప్యూటీ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, విజయవాడ) ఆధ్వర్యంలో ప్రసంజిత్ దేబ్ కన్సల్టెంట్ పరిశ్రమలు నెలకొల్పడానికి సింగిల్ డెస్క్ పోర్టల్ ను ఏ విధంగా వినియోగించుకోవాలి, ఈజ్ ఎఫ్ డూయింగ్ బిజినెస్ ఫీడ్బ్యాక్ ను ఏ విధంగా ఇవ్వాలి అన్న విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పారిశ్రామికవేత్తలకు వివరించారు.

**జిల్లా పరిపాలనాధికారి కార్యాలయ ప్రధాన.. గేటు అది... అక్కడ విద్యార్థినులు స్కూల్ యూనిఫాంలో మునిసిపల్ చెత్త లారీలో చెత్త వేస్తున్నారు... ఇదేనా భావి భారత పౌరులను తీర్చిదిద్దే విధానం... అంటూ జనం జిల్లా యంత్రాంగం పై దుమ్మెత్తి పోశారు.. వారందరూ ప్రభుత్వ బాలికల హాస్టల్ లో ఉంటూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు... పాఠశాల సమయంలో యూనిఫాంలో వారక్కడ ఎందుకు ఉన్నారు... హాస్టల్లో జీతాలు తీసుకుంటున్న వర్కర్లు ఏమయ్యారు... విద్యార్థినులతో పని ఎందుకు చేయిస్తున్నారు.. నిత్యం ఇదే పని జరుగుతున్న బాల కార్మిక చట్టాలను పరిరక్షించే అధికారులు ఎక్కడున్నారు. అన్నింటిని మించి కలెక్టరేట్ కార్యాలయంకు వచ్చే పలు ప్రభుత్వ విభాగాల హెచ్ఓడీలు ఈ విషయాలను పట్టించుకోరా... ఇక కలెక్టర్ సారు హాస్టళ్ల మానిటరింగ్ తప్ప.. ఇతర జిల్లా పాలనలో బిజీగా ఉన్నారేమో... పేద కుటుంబాలకు చెందిన విద్యార్థినిలు కేవలం చదువుకోవడానికి తల్లిదండ్రులను.. అయిన వారిని వదిలి హాస్టల్లో ఉంటున్నారు. వారిలో చదువు పట్ల చాలామందికి ఇంట్రెస్ట్ ఉంటుంది. ఇంట్రెస్ట్ ఉన్నా లేకపోయినా వారిని చదువులో ముందుకు నడిపించి.. వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత సదరు హాస్టల్ నిర్వాహకులది. అందుకుగాను ప్రభుత్వాలు భారీ నిధులు కేటాయిస్తున్నాయి. అయితే ఇక్కడ ఫలితాలు మాత్రం రోడ్డు పక్కన పారిశుద్ధ్య పనులు చేయిస్తూ ప్రజల్లో చులకన అవుతున్నాయి. తాజాగా కలెక్టరేట్ కార్యాలయం ముందు మున్సిపల్ చెత్త లారీలోకి విద్యార్థినులు చెత్త వేస్తూ కనిపించిన దృశ్యం పూర్తి వివరాలు ఏమిటంటే...**

# విద్యార్థినులా..శానిటేషన్ కార్మికులా..!?

- కలెక్టర్ కార్యాలయం ఎదుటే శానిటరీ పనులు
- స్కూల్ యూనిఫాంలో పారిశుద్ధ్య పనులు
- పర్యవేక్షించే వార్డెన్ల పనితీరు.. ఇదేనా..?
- జీతాలు తీసుకునే వర్కర్లు ఎక్కడ..?
- చైల్డ్ లేబర్ యాక్ట్ అమలు ఇదేనా..?



**కర్నూలు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** కలెక్టరేట్ కార్యాలయం ఆనుకొని సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ హాస్టల్ మరియు బీసీ హాస్టల్ లు ఉన్నాయి. ఆ హాస్టల్ కి వెళ్లే దారి అంటే కలెక్టరేట్ కాంపౌండ్ ఆనుకొని హాస్టల్ కి వెళ్లే దారి సగం కబ్జాలకు గురి అయింది. కబ్జాలను విడిపించాల్సిన నాయకులు ఓట్ల కోసం అక్కడి వారికి పట్టాలు ఇచ్చారు. పర్యవసానంగా హాస్టల్ వరకు మున్సిపల్ చెత్త సేకరించే లారీ వెళ్లదు. చెత్త సేకరించి లారీ కలెక్టరేట్ గేటు వరకు వస్తే హాస్టల్ లో పనివారు చెత్తను తెచ్చి లారీలో పడవేయాలి. అది అక్కడి పరిస్థితి. అయితే సదరు లారీలు ఉదయాన్నే ప్రభుత్వ కార్యాలయాల పని గంటలకు ముందు లేదా సాయంత్రం పూట వస్తే అక్కడ విద్యార్థులు పడే కష్టం ఎవరికి కనిపించేది కాదు. ఎందుకంటే హాస్టల్లో ఉండే ఎంప్లాయిస్ సదరు చెత్తను పారవేయడం మానేసి ఎంతో కాలమైంది. దీంతో వార్డెన్లు ఆ పనిని విద్యార్థులకు వంతుల వారీగా కేటాయించారు. పాఠశాల సమయం అయినప్పటికీ పనులు చేశాకే పాఠశాలకు వెళ్లాలి. తప్పని పరిస్థితుల్లో పెద్ద చెత్త బకెట్లను ఇద్దరు విద్యార్థులు పట్టుకొని.. అతి కష్టం మీద హాస్టల్ దగ్గర నుంచి కలెక్టరేట్ గేట్ వరకు తీసుకొచ్చి... కాదు కాదు తీసుకురాలేక ఈడ్చుకొచ్చి.. చెత్త లారీలో చెత్త వేస్తారు. ఎంతో కాలంగా జరుగుతున్న ఈ తతంగం పగటి సమయంలో జరగడంతో స్థానికులు గుర్తించారు. వెంటనే సెల్ ఫోన్ లోని కెమెరా లకు పని చెప్పారు. కొందరు ఫోటోలు తీశారు. మరికొందరు వీడియోలు తీశారు. దీంతో హాస్టల్ విద్యార్థుల పట్ల వార్డెన్ల పనితీరు... వార్డెన్ల పనితీరుపై జిల్లా అధికారుల పర్యవేక్షణ ఎలా ఉందో తెలిసిపోయింది.. తాజా సంఘటనలో యూనిఫామ్ ధరించిన విద్యార్థినులు పాఠశాల సమయంలో అక్కడ ఉన్నారు అనడం నిస్సందేహం.. అంటే విద్యార్థులు ఏ సమయంలో పాఠశాలకు వచ్చినా.. ఏ సమయంలో బయటకు వెళ్లినా.. పాఠశాల అధ్యాపకులు పట్టించుకోవడం లేదు అనే విషయం స్పష్టం అవుతుంది. అయితే యూనిఫాంలో ఉన్నంత మాత్రాన అది పాఠశాల సమయమేనా అని దబాయించే అధికారులే విద్యాశాఖలో అధికం. ఇక హాస్టల్ విద్యార్థులు అసలా పని ఎందుకు చేస్తున్నారో హాస్టల్ వార్డెన్లు చెప్పరు. అయితే ఆ పని ఎప్పుడూ చేయడం లేదు.. అనుకోని పరిస్థితులలో అలా చేశారని మాత్రం సమర్థించుకుంటారు. అయితే సదరు హాస్టల్ లో పనిచేసే వర్కర్లు ఏమయ్యారు.. వారు ఎందుకు ఆ పని చేయలేదు అనే విషయంపై ఇసుమంత కూడా మాట్లాడారు. చిన్నారులతో పనిచేయించవద్దని చెప్పాల్సిన ఐసిడిఎస్ అధికారులు ఎంతో కాలంగా ఈ పని జరుగుతున్నా తమ దృష్టికి రాలేదని తప్పించుకుంటారు. చదువు సంధ్య లేకుండా పనులు చేసుకునే చిన్నారులను బాల కార్మిక చట్టంతో కాపాడే అధికారులు.. సాక్షాత్తు పాఠశాల విద్యార్థులతో పనులు చేయిస్తుంటే చట్టాలు ఎందుకు ఉపయోగించడం లేదు అని జనం నిలదీస్తున్నారు. ఇక జిల్లా ప్రధాన పరిపాలనా కార్యాలయం వద్ద ఇలాంటి పరిస్థితి ఉంటే మారుమూల ప్రాంతాల్లోని హాస్టళ్లల్లో విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేయవచ్చు. ఇంతటి దుస్థితిలో జిల్లాలో హాస్టళ్లు ఉంటే పర్యవేక్షించాల్సిన అధికారాలు ఏం చేస్తున్నారంటూ జనాల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి. మరి ప్రజల్లో వచ్చిన ఈ ప్రశ్నలకు అధికారులు తగిన చర్య లతో సమాధానాలు ఇస్తారా.. లేక నామమాత్రపు చర్యలతో ప్రజల్లో మరింత చులకన అవుతారా అనే విషయంపై ఆసక్తి నెలకొంది.

## రిజర్వాయర్ నుండి 4లక్షల క్యూసెక్కుల విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు 22, ప్రభాతవార్త**

శ్రీశైలం రిజర్వాయర్ నుండస్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒక్కొక్క గేటు 18 అడుగుల ఎత్తుకు తెరచి ఉంచారు. స్పిల "వే ద్వారా 4,20,370 క్యూసెక్కుల నీరు దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగు తుంది.కాగా ఎగువ పరివాహక ప్రాంతాలో బారి వర్షాలు కరుస్తున్న నేపథ్యాంలో ఎడతేరపి లేకుండా శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది.వచ్చిచేరుతున్న వరద నీటి శ్రీశైలం జలవనరులశాఖ అదికారులు ఎప్పటికప్పుడు అంచన వేస్తు క్రస్ట్‌గేట్ల నుండి నీటిని విడుదల చేసే ప్రక్రియ కొనసాగిస్తున్నారు.కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల స్పిల్ వే నుండి 3,48,933 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 1,08,054 క్యూసెక్కుల నీరు,హంద్రీ నుండి 250 క్యూసెక్కుల నీటిప్రవాహం వచ్చి చేరుకుంది.శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వాయర్‌కు శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 882.10 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 199.7354 టియంసిలుగా నమోదు అయింది.కుడిగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 29,648 క్యూసెక్కులు,ఎడమ గట్టు విధ్యుత్ కేంద్రంలో 35,315 క్యూసెక్కుల నీరు,విడుదల చేయడం జరుగుతుంది.రెండు జలవిధ్యుత్ కే ంద్రాల్లో ఉత్పత్తి జరుగుతుంది.



## కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఇంటిపై ఏసీబీ సోదాలు

**కర్నూలు, ఆగస్టు 22, ప్రభాతవార్త :**

కర్నూలు జిల్లా కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ బాలు నాయక్ ఇంటిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శుక్రవారం సోదాలు ప్రారంభించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్టుగా వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు జరిగాయి. చిత్తూరు జిల్లా ఏసీబీ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం తిరుపతి నగర పరిధిలోని కేశవాయనగుంటలో ఏసీబీ అధికారులు దాడులు చేపట్టారు. ప్రస్తుతం కర్నూలులో కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ గా పనిచేస్తున్న బాలు నాయక్ ఇళ్లపై ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆయన భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్లు సమాచారం. గతంలో తిరుపతిలో పనిచేసి కర్నూలుకు బదిలీ అయిన బాలు నాయక్ పై ఏకకాలంలో తిరుపతి, మదనపల్లి, రాయచోటి, కర్నూలు సహా పలు ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఏసీబీ అధికారులు కర్నూలు కార్మిక శాఖ కార్యాలయాన్ని మూసివేసి సోదాలు కొనసాగిస్తున్నారు. కర్నూలుతో పాటు తిరుపతి, మదనపల్లి, రాయచోటి తదితర ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు జరుగుతున్నాయి. కర్నూలులో ఏసీబీ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి. బాలు నాయక్ గతంలో తిరుపతిలో పనిచేసి ప్రస్తుతం కర్నూలులో విధులు నిర్వర్తిస్తున్నారు. చాలాకాలంగా ఆయనపై తీవ్ర అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఆ క్రమంలో ఆయన భారీ స్థాయిలో అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ దాడులు ప్రారంభించాయి. ఇప్పటికే పలు ఆస్తుల డాక్యుమెంట్లతో పాటు ఇతర బ్యాంకు పత్రాలు నగదు బంగారం సీజ్ చేసినట్లు తెలుస్తోంది. సమాచారంపై ఏసీబీ అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

## రైతులకు యూరియా కొరత రాకుండా ప్రత్యేక చర్యలు

- యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందొద్దు
- ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల టెక్కె, 22 ఆగస్టు, ప్రభాతవార్త:** రైతులకు యూరియా కొరత రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రకటించారు. శుక్రవారం అమరావతి సచివాయం నుండి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో రైతులకు యూరియా సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, మార్క్‌ఫెడ్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు యూరియా సరఫరా విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని రైతులు అవసరం మేరకు యూరియా వాడాలన్నారు. రైతులు రబీ సీజన్‌కు యూరియా రాదేమో అన్న అపోహతో అవసరానికి మించి యూరియాను తీసుకుపోతున్నారని రైతులు ఎలాంటి అపోహలు పడవద్దని ఏ సీజన్‌కు సంబంధించిన యూరియా ఆ సీజన్‌కు తప్పకుండా సరఫరా చేయడం జరుగుతుందని ఈవిషయంపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. 2025 ఖరీఫ్‌లో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగిందని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ ప్రణాళికతో ఎరువులు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్‌ఫెడ్‌కు 50 నుంచి 70శాతం ఎరువులను కేటాయించడం జరిగిందన్నారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలించినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ప్రజలు బాగుంటే.. మేము బాగుంటాం

**: కార్యకర్తలకు భద్రత భీమా పథకం ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**





**ప్యాపిలి ఆగస్టు 22ప్రభాతవార్త:** ప్రజలు బాగుంటే మేము బాగుంటామని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థులకు శుభ్రమైన వాతావరణంలో భోజనాన్ని వడ్డించాలని సూచించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం యొక్క రుచి, నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి పట్టణంలోని ఆర్అండ్ బి అతిథి గృహంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుళ్ళయ ప్పకుటుంబానికి టీడీపీ సభ్యత్వం భీమా పథకం ద్వారా లభించిన ఐదు లక్షల భీమా పత్రాన్ని ఎమ్మెల్యే కోట్ల అందించారు. కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరటనిచ్చి, ధైర్యంగా జీవితం కొనసాగించేందుకు భీమా ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యకర్తల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తుందని, టీడీపీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా అందిస్తున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు, ఎద్దులదొడ్డి ప్రభాకరరెడ్డి, ఖాజా పీరా, గి. శ్రీనివాసులు, బత్తుల రమేష్ రెడ్డి, ప్రసాదరెడ్డి, కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# ల్యాబ్‌ల..(ఛీ)టింగ్..!

- డాక్టర్ల చీటీతో.. ల్యాబ్ ల దోపిడీ
- జ్వరమని వెళ్లినా పరీక్షే
- విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ
- రెఫరీలకు కమీషన్లు
- లబోదిబోమంటున్న రోగులు





**చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా.. వైద్యులను సంప్రదించడం.. వెనువెంటనే రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు చేయించడం తప్పనిసరిగా మారుతోంది. దీనిని ఆసరాగా చేసుకొని జిల్లా వ్యాప్తంగా ల్యాబ్‌లు ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్నాయి. జిల్లాలో సుమారు చిన్నా, పెద్ద ప్రైవేటు ఆసుపత్రులు వందల సంఖ్యలో ఉన్నాయి. కొన్ని ఆ సుపత్రులకు అనుబందంగా ల్యాబ్‌లు నిర్వహిస్తుండగా, మరికొన్నింటిని సొంతంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు వందలాది ల్యాబ్‌లున్నట్లు అంచనాలున్నాయి. అధిక శాతం ల్యాబ్‌లలో వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన నియమావళిని పాటించిన దాఖలాలు ఉండడం లేదు. అధికారులు తనిఖీలు చేస్తున్నప్పటికీ ల్యాబ్‌ల నిర్వాహకుల అక్రమాలు ఆగడం లేదు. దీంతో ప్రతీ నిత్యం రోగులు రూ. వేలల్లో ఫీజులు చెల్లిస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.**

**కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :**

**అనుమతితో కొన్ని...లేకుండా మరికొన్ని..!**

జిల్లా క్రేందమైన ఎమ్మిగనూరు, ఆదోని లాంటి ప్రధాన పట్టణాలతో పాటు ఇతర ప్రాంతాల్లో సైతం సుమారు రెండు వందలకు పైగా ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా రిజిస్ట్రేషన్ లేకుండానే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మిగనూరు వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆసుపత్రుల సంఖ్య ఎక్కువగానే ఉంటుందన్న ఆరోపణలున్నాయి. అనుమతి పొందిన ఆసుపత్రులకు అనుబందంగా కొన్ని ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకున్నారు. మరికొన్నింటిని ఆసుపత్రులకు సంబందం లేకుండా స్వతంత్రంగా కొందరు వ్యక్తులు ఏర్పాటు చేసుకొని యథేచ్ఛగా దందా నిర్వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అమలు కాని నియమావళి..!**

జిల్లాలో చాలా ల్యాబ్‌లలో ప్రభుత్వ నిబంధనలు అమలు కావడం లేదన్న ఆరోపణలున్నాయి. ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలంటే నిబంధనల ప్రకారం నిర్ణీత అర్హతలు గల వైద్యులు తప్పనిసరిగా ఉండాలి. ప్రతీ ల్యాబ్ వైద్యుని పర్యవేక్షణలో నిర్వహించాలి. చిన్నపాటి ల్యాబ్ ఏర్పాటు చేయాలన్నా కనీసం ఎంబీబీఎస్ అర్హత గల వైద్యుడి పర్యవేక్షణ ఉండాలి. పెద్ద పెద్ద స్థాయిలో ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలంటే ఫాథాలోజిస్టు, రేడియాలజిస్టు, మైక్రోబయోలాజిస్టు తదితర అర్హత గల వైద్యుడు ఉండాలి.

• వివరాలు 2లో

## గణేష్ నిమజ్జనానికి.. పకడ్బందీ ఏర్పాట్లు

**: నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు ఆగస్టు 22, ప్రభాతవార్త :** శుక్రవారంకర్నూలు నగరంలో వచ్చే నెల 4న నిర్వహించనున్న గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మున్సిపల్‌తో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి వినాయక ఘాట్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మునుపటి కంటే మెరుగ్గా ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర శాఖల అధికారులతో మున్సిపల్ సిబ్బంది సమన్వయం చేసుకుని, త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. కెసి కెనాల్‌కు మరమ్మత్తు పనులు, ఘాట్‌కు పెయింటింగ్, వేదిక, సౌండ్ సిస్టం, క్రేన్లు, గజ ఈతగాళ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పారిశుద్ధం, రహదారులపై ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టాలని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సలహా, సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని, గతంలో జరిగిన చిన్నపాటి పొరపాట్లు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రవికూమార్, డిఎస్పీ బాబు రాజేంద్ర ప్రసాద్, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈ గంగాధర్, ఏఈ భాను ప్రకాష్, ఖాసిం, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సిఐలు శేషయ్య, హేమంత్ కుమార్ రెడ్డి, నాగరాజ రావు, పార్థసారథి, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, శంకరయ్య, ఆర్ బి డిఈ ఫణిరాం, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వేణుగోపాల్ గోరంట్ల రమణ, రంగస్వామి గిరిరాజ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి-డీఎస్పీ

– భారీగా పాల్గొన్న గణేష్ నిర్వాహక కమిటీ సభ్యులు

**వెలుగోడు, ఆగస్టు22, ప్రభాతవార్త :** అందరు ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అత్మకూరు డీఎస్పీ రాంజినాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం వెలుగోడు పోలీస్ స్టేషన్ అవరణలో పీస్ కమిటీ, గణేష్ విగ్రహాల నిర్వాహక కమిటీ సభ్యులకు సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ గణేష్ విగ్రహాలు ఏర్పాటు కొరకు మీసేవ వెళ్ళకుండా మీ సెల్ఫోను యందు గూగుల్ క్రోమ్ యందు సమాచారం పూర్తి చేసి సబ్మీట్ చేస్తే అది ఎస్సై లాగిన్‌కు వెళ్ళడం జరుగుతుందన్నారు. దానిని పరిశీలించి ఎస్సై అనుమతి ఇస్తే అ విగ్రహ కమిటీకి ఓ క్యూఅర్ కోడ్ జారీచేయడం జరుగుతుందన్నారు. అ క్యూఅర్ విగ్రహ మండపం ముందర కనపడే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. దానిని పోలీసు వారు స్కాన్ చేయగా విగ్రహ కమిటీ సభ్యుల పేర్లు, విగ్రహం ఎత్తు అన్ని వివరాలు వస్తాయన్నారు. దీనికి ప్రభుత్వం ఎలాంటి రుసం లేకుండా ఫ్రీగా మీ సెల్‌ఫోన్ యందు చేసుకోవాలని తెలియని పక్షంలో ఎస్సై దగ్గరకు వెళ్ళి వారే నమోదు చేయడం జరుగుతుందన్నారు. సీఐ సురేష్ రెడ్డి మాట్లాడుతూ విగ్రహాలు మండపాలను సకాలం నిమర్జనానికి తరలిస్తే చీకటి కాకముందే చేసుకుంటే బాగా ఉంటుందన్నారు. నిమర్జం అలస్యం చేస్తే చీకటిలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.



ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టి కి తీసుకోనిరావాలన్నారు. పలువురు నిమర్జం మూడు రోజులు కాకుండా నాల్గవ రోజు చేయడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా డీఎస్పీ దృష్టికి తీసుకెళ్ళారు. అయన మాట్లాడుతూ మీరందరు మాట్లాడుకొని శనివారం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు ఎస్సై సురేష్, పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ల్యాబ్‌ల..(ఛీ)టింగ్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వీరికి సహాయకులుగా ల్యాబ్ టెక్నీషియన్లు వ్యవహరించే వీలుంది. ల్యాబ్ నిర్వహణకు డిప్లొమా, డిగ్రీ కోర్సు పూర్తి చేసిన వ్యక్తులు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. కాగా జిల్లాలో చాలా చోట్ల ప్రైవేటు ఆసుపత్రులకు అను బంధంగా పలు ల్యాబ్‌లు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత ఆసుపత్రి వై ద్యుడి పేరిట ఇతర వ్యక్తులే నడుపుతున్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వ్యక్తులు మెడికల్ ల్యాబ్‌లు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. పలు వురు వ్యక్తులు ఆసుపత్రులకు అనుబందంగా లేకుండా ల్యాబ్‌లు పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకంగానే నిర్వహిస్తున్నారు.

**చోద్యం చూస్తున్న అధికారులు..!?**

జిల్లాలో పలు ప్రాంతాల్లో నిబంధనలు పట్టించుకోకుండా ఎక్కడ పడితే అక్కడా ఇరుకుగదుల్లో ల్యాబ్‌లు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పరీక్ష ఫీజులు తె లియజేసే బోర్డులు కూడా ప్రదర్శించడం లేదు. ల్యాబ్‌లలో బోర్డులను ప్రదర్శించడం లేదు. ఒకవేళ ప్రదర్శించినప్పటికీ బోర్డుపై ఒక డాక్టర్ పేరుంటే పరీక్షలు మాత్రం ఇతర అర్హతలు లేని వ్యక్తులు చేస్తున్నారు. కొన్ని ల్యాబ్‌లలో బోర్డులపై అసలు ఏ డాక్టర్ పరీక్ష సేవలు అందిస్తారో కూడా వివరాలు ఉండడం లేదంటే అతిశయోక్తి కాదు. సరిపడా ఫర్నిచర్, తాగు నీ రు, మూత్రశాల, మరుగుదొడ్లు, పార్కింగ్ స్థలం తదితర కనీస సౌకర్యాలు కూడా లేని ఆసుపత్రులు, ఇతర ప్రాంతాల్లో విచ్చలవిడిగా ల్యాబ్‌లు నిర్వహిస్తున్నారు. ఇవి కార్పొరేట్ స్థాయి ఫీజులను వసూలు చేస్తున్నాయి. రోగులకు ఇస్తున్న వివిధ ల్యాబ్ టెస్ట్‌లకు సంబంధించి సరియైన బిల్లులు ఇవ్వడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

**మెడికల్ ల్యాబ్‌ల దందా..!** ఎమ్మిగనూరు, ఆదోని లో మొత్తం సుమారు వందకు పైగా ల్యాబ్‌లు ఉన్నాయి. వీటిలో చాలా ల్యాబ్‌లకు అసలు అనుమతులే లేవని అధికారులే వెల్లడిస్తుండడం గమనార్హం. అర్హత లేని వారు అనధికారికంగా ల్యాబ్‌లు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. జగిత్యాల ప్రాంతంలో అనధికారిక మెడికల్ ల్యాబ్‌లు, డయోగ్న స్టిక్ సెంటర్లలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. అవసరం ఉన్న లేకున్నా టెస్ట్‌లను వైద్యులు సూచించడంతో అందినంతా దండుకుంటున్నాయి. రూ. వందలు, వేలల్లో ఫీజులు లాగుతున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే పరీక్షలు చేయించుకుంటే మీకే మంచిదని వైద్యులు ఉచిత సలహాలు ఇస్తున్నట్లు బాధితులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఎన్ని ని బంధనలు విధించినా వీరి దోపిడి సాగుతూనే ఉంది. వైద్యులకు కమీషన్లు ముట్టజెప్పుతూ అక్రమంగా దందా నిర్వహిస్తున్నారనే విమర్శ వ్యక్తం అవుతోంది.

**రెఫరీలకు కమీషన్లు...!** జిల్లా, పలు ప్రాంతాల్లో అక్రమంగా, అర్హత లేకున్నా మెడికల్ ల్యాబ్‌లను నిర్వహిస్తూ దందా కొనసాగిస్తున్నారు. పలువురు ఆర్ఎంపీ, పీఎంపీ, రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్లతో ల్యాబ్‌ల నిర్వాహకులు కుమ్మక్కై అక్రమ దందాను నడుపు తున్నారు. వారికి 50 శాతం నుంచి 60 శాతం వరకు భారీ మొత్తంలో కమీషన్లు ముట్టజెప్పుతున్నారు. ప్రతీ నిత్యం వందల సంఖ్యలో అనుమతి లేని మెడికల్ ల్యాబ్‌లలో వైద్య పరీక్షలు జరుగుతున్నాయి. ఒక్కో రకమైన పరీక్షకు ఒక్కో రకంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. పలువురు వైద్యులు సైతం అవసరం లేకున్నప్పటికీ రోగులను ల్యాబ్ పరీక్షలకు పంపుతూ కమీషన్లు దండుకుంటున్నారు. మరోవైపు అధికారులు సైతం నామమాత్రం గా పర్యవేక్షణ జరుపుతుండడంతో అక్రమార్కులు ఆడింది ఆట.. పాడింది పాటగా.. తయారైంది. ఇటీవల జిల్లాలో, పలు ప్రాంతాల్లో వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరి యా, టైఫాయిడ్ తదితర వ్యాధుల నిర్ధారణ పేరిట మెడికల్ ల్యాబ్ పరీ క్షలు చేయించి డబ్బులు దండుకోవడం పరిపాటిగా మారిందన్న అభిప్రాయాలున్నాయి. ఉన్నతాధికారులు దృష్టి సారించి మెడికల్ ల్యాబ్‌లలో జ రుగుతున్న దోపిడిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



**ఆస్పరి,ఆగస్టు 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పని పోలీసు వారి అనుమతి తప్పని సరిగా తీసుకోవాని సి.ఐ.గంగాధర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు పోలీసుల అనుమతి పొందిన వారు విగ్రహం ఏర్పాటు చేసిన ఈ టెంట్ ద్వారా క్యూఆర్‌కోడ్ పొంది విగ్రహ మండపం వద్ద ఉంచాలన్నారు. ఏర్పాటు దగ్గర నుంచి నిమజ్జనం వరకు అర్గనైజర్లే పూర్తి భాధ్యత వహించాలన్నారు. మండపాల వద్ద డిజేలకు అనుమతిలేదని, అందరు ప్రశాంతగా పండుగ జరుపుకోవాలని, రాత్రి 10 గంటల తరువాత ఎలాంటి కార్యక్రమాలు పెట్టరాదని, నిమజ్జన కార్యక్రమం చీకటి పడేలోపు పూర్తి చేసుకోవాలని, శాంతి భద్రతలకు ఎవరైన విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సి.ఐ.తెలిపారు.

## "పోలూరులో పడకేసిన పారిశుద్ధ్యం"

.. వార్తకు స్పందన

– హుటాహుటిన పారిశుద్ధ్య పనులు.. మురుగుకాల్వల్లోని చెత్తాచెదారం తొలగింపు



**నంద్యాల టెక్కె, 22 ఆగస్టు, ప్రభాతవార్త:** ఈనెల 21వ తేది గురువారం ప్రభాతవార్తలో ప్రచురితమైన " పోలూరులో పడకేసిన పారిశుద్ధ్యం" కథనానికి అధికారులు స్పందించి హుటాహుటిన పారి శుద్ధ్య పనులు చేపట్టారు.పోలూరు గ్రామ సర్పంచ్ పొన్నపాటి ప్రతాప్, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి భీమ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు.గ్రామ సచివాలయం ఆవరణ లో, వీధుల్లో ప్రధాన కూడళ్ల వద్ద పారిశుద్ధ్య సిబ్బందితో మురుగుకాల్వలు, రోడ్లు, వీధుల్లో మీద ఉన్న పిచ్చిమొక్కలు, చెట్లు, చెత్తాచెదారంను తొలగించే చర్యలు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలకు అధికారులు స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## పుల్లగుమ్మి తలారి గుండెపోటుతో మృతి



**వెల్దుర్తి,ఆగస్టు22,ప్రభాతవార్త**

మండలంలోని పుల్లగుమ్మి గ్రామానికి చెందిన తలారి అయ్యన్న (52) గుండెపోటుతో చికిత్స పొందుతూ కోలుకోలేక కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ పుల్లగుమ్మి గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.తలారి కుటుంబసభ్యులకు తక్షణ సహాయం కింద అంత్యక్రియలకై రూ. 25వేల రుపాయల నగదును తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,గ్రామ వీఆర్వో యల్లక్రిష్ణతో కలిసి అందజేశారు.గ్రామపెద్దలు పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ మురసాని నాగేశ్వరరెడ్డి బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు.అదేవిధంగా పుల్లగుమ్మి ఎంపిటిసి నాగార్జునరెడ్డి పరామర్శించిన వారిలో ఉన్నారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందే పథకాలు అందించాలని మండల గ్రామసేవకుల సంఘం అధ్యక్షులు తలారి అయ్యస్వామి కోరారు.మృతునికి భార్య బొజ్జమ్మ,నలుగురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నాడు. గ్రామసేవకుల సంఘం నాయకులు ఉస్మాన్‌బాష,మద్దయ్య పాల్గొన్నారు.

## బైర్లూటి ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉచిత వైద్య శిబిరం





**ఆత్మకూరు, ఆగష్టు22, ప్రభాతవార్త :** బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రుద్రకోడూరు చెంచు గూడెంలో గిరిజనులకు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు. శుక్రవారం చెంచు గూడెంలో చిన్నపిల్లలు, మహిళలు, పురుషులకు వైద్య పరీక్షలు నిర్వహించి దగ్గు, జలుబు, జ్వరం ఉన్న వారికి మందులు అందించడం జరిగింది. ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో చెంచు గిరిజను లకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ఆరోగ్యశాఖ లక్ష్యమని కొనియడారు. వర్షాలు అధికంగా పడుతున్న నేపధ్యంలో చెంచు గిరిజనులు వైద్యులు చూసించిన జాగ్రత్తలు తప్పని సరిగ్గా పాటించాలన్నారు. త్రాగునీటిని కాచి, వడపోసి త్రాగాలి రాత్రి సమయంలో దోమకాటుకు గురి కాకుండా దోమ తెరలు తప్పని సరిగ్గా వాడాలన్నారు. ఏవైన ఆరోగ్య పరిస్థితులు ఉంటే వెంటనే ప్రాధామిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యులను సంప్రదించాలన్నారు. చిరు వ్యాదులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మోతాదులో మందులు, అందించడం జరిగిందన్నారు. బైర్లూటి ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రజలు, గిరిజనులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించే విదంగా ముందుకు రావాలని వివరించారు. కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కుదూస్‌బాష, ఎంఎల్‌హెచ్‌పి శివకుమార్, ఆరోగ్య కార్యకర్త బాస్కర్, ఆశా కార్యకర్తలు, చెంచు గిరిజనులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## గోనెగండ్ల పత్తి పొలాలను పరిశీలించిన ఏరువాక ప్రధాన శాస్త్ర వేత్తలు



**గోనెగండ్ల, ఆగష్టు 22, ప్రభాతవార్త :** పంటలు అధిక వర్షాల కారణంగా నీటి ముంపుకు గురైనప్పుడు యాజమాన్య పద్ధతుల ద్వారానే రైతులు అధిక దిగుబడులు సాదించవచ్చునని ఎరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత సుజాతమ్మ తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పత్తి పంటల తీవ్రనష్టం కలిగినట్లు తెలుసుకున్న ఎరువాక శాస్త్రవేత్తలు,నియోజకవర వ్యవసాయశాఖ అధికారులు శుక్రవారం గోనెగండ్ల మండలంలోని పలు గ్రామాలలో పత్తి సాగు చేసిన పొలాలలో పర్యటించారు.ఈ సందర్భంగా వారు శాస్త్రవేత్తలు సుజాతమ్మ,రవికిశోర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పంట పొలాలో నీరు నిలిచిన కారణంగా పంటలు దెబ్బతింటు న్నాయని వారన్నారు.అధిక వర్షాల కారణంగా పంట పొలాలలో నీరు నిలిచినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను పిచికారి చేయవలసిన మందులను వారు రైతులకు వివరించారు.అలాగే పంట పోలాలో నిలిచిన నీటిని తీసివేయడంతో పాటు ఎండగా ఉన్న సమయంలో పోటాషియం నైటెట్ 5గ్రాములు,19 గ్రాములు యూరియా ఒక లీటర్ నీటిలో కలుపుకొని వారం రోజులు మార్చి పిచికారి చేయాలన్నారు. వేరుకుళ్లు నివారణకు పొలంలో నీరు తీసిన తరువాత 3గ్రాముల కాపర్ అక్సిక్లోరైడ్ 1లీటర్ నీటిలో కలిపి తెగులు సోకిన పాదుల చుట్టు వేరు తడిచేలా పొయాలన్నారు. వర్షంకు ముందు వేరుశనగ పంటను కోయరాదని తుపాన్ వాతవరణం నేపద్యంలో పంటను కుప్పలుగా వేసి టార్పాలిన్ కపి వేసుకోవడం వల్ల నష్టనివారణ నివారించుకోవచ్చునని తెలిపారు. కాయలు రంగులు మారి తడిచినట్లు అయితే పచ్చికాయలు అమ్ముకొని నివారణ చేసుకోవచ్చునన్నారు.పంట పొలంలో వర్షపు నీరు నిలిచి ఉన్నట్లు అయితే వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు నష్టనివారణ చేసుకోవచ్చునని తెలిపారు. అలాగే మిరప పంట పొలాలలో కూడా నీరు నిలిచి ఉన్నట్లు అయితే 10గ్రాములు 19,19,19 ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు.డివిజన్ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి,ఏవో హేమలత, గ్రామ వ్యవసాయ అధికారులు రఘునాథ్, గోపాల్, రైతులు పాల్గొన్నారు.

## వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీల బాధ్యతల తొలగింపును ఉపసంహరించుకోవాలి



**ఆదోనిలీగల్, ఆగస్టు22, ప్రభాతవార్త;** వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీల బాధ్యతల తొలగింపుపై ఆ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఆందోళనకు దిగారు. ఈ మేరకు ఉద్యోగులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణను కలిసి వినతి పత్రం అందించారు. ఉద్యోగులు మాట్లాడుతూ ఏపీ కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీల నుంచి ఎడ్యుకేషన్ బాధ్యతలను తొలగించి, వారిని కేవలం డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలుగానే కొనసాగించాలని, అలాగే ఎడ్యుకేషన్ బాధ్యతలను వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీలకు అప్పగించాలని నిర్ణయించారన్నారు. ఈ నిర్ణయం సరైనది కాదన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఎడ్యుకేషన్ రంగంలో కృషి చేస్తున్న వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీల బాధ్యతలను తొలగించడమనేది ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీయడమేకాకుండా ప్రారంభ నియామక నోటిఫికేషన్‌కు వ్యతిరేకమన్నారు. అందువల్ల ఏపీడబ్ల్యూఈఎస్ఏ మరియు ఏపీడబ్ల్యూఈడీఎస్ జేఏసీ తరపున తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రస్తుతంలాగానే తమను వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ లుగా కొనసాగించాలన్నారు. లేకోతే డేటా ప్రాసెసింగ్ బాధ్యతలను తీసేసి కేవలం వార్డు ఎడ్యుకేషనన్ సెక్రటరీలుగా మార్చి, స్కూల్ ఎడ్యుకేషన్ శాఖలో విలీనం చేయాలన్నారు. మమ్మల్ని టెక్నికల్ ఇన్‌స్ట్రక్టర్ లేదా కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ తరహాలో వినియోగించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం





**వెల్దుర్తి, ఆగస్టు22, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో శుక్రవారం హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేశారు.పట్టణానికి చెందిన వాల్మీకి మధు,ఉమల కుమారుడు చిన్నారి రుత్విక్ పుట్టినరోజును పురస్కరించుకొని వారు సొసైటీని ఆశ్రయించి సొసైటీ అధ్య క్షులు హరిసింహానాయుడు చేతుల మీదుగా పలు సేవాకార్య క్రమాలు చేపట్టారు. నారాయణరెడ్డి నగర్‌లో ఉన్న నిరుపేద లకు, వృద్దులకు, అనాధలకు అన్నదానం చేశారు. మూగజీవాలకు పండ్లు,పాండురంగస్వామి గోషాలకు పశుగ్రాసంకు కొంత నగదును అందించారు.ఈ సందర్భంగా సొసైటీ అధ క్షులు వి.యం.హారిసింహ నాయుడు మాట్లాడుతూ పుట్టినరోజును,శుభకార్యక్రమాలకు పార్టీలు,కేక్‌లు కట్‌చేసి మనం సంబరాలు చేసుకుంటున్నామన్నారు. అయితే ఆకలితో అలమటించే నిరుపేదలు, అనాధలు, వృద్దులకు ఒక పూట మనం ఆ ఖర్చుతోనే అన్నదానం చేయడంతో వారి కడుపు నింపిన వారమవుతా మన్నారు. దీంతో చిన్నారులకు చిన్నతనం నుంచే సేవాకార్యక్రమాలు, దైవచింతన అలవడుతుందన్నారు. నిరుపేదల ఆశీస్సులతో మనందరికి మంచి జరుగుతుందన్నారు. మానవసేవయే మాధవసేవ అని పవిత్ర గ్రంధాలలో సైతం ఉందన్నారు.ఆ భగవంతుని దీవెనలు మీ కుటుంబసభ్యులకు ఉంటాయన్నారు.

## వినాయకచవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోండి

-వెల్దుర్తి ఎస్సై జి.అశోక్



**వెల్దుర్తి, ఆగస్టు22, ప్రభాతవార్త :** మండలంలోని రామళ్లకోట గ్రామంలో శుక్రవారం రాత్రి వినాయకచవితి వేడుకలపై గ్రామ ప్రజలతో వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ పోలీస్‌సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ వినాయకచవితి వేడుకలను ప్రశాంతంగా గ్రామ ప్రజలంతా కులమతాలకు, పార్టీలకు అతీతంగా జరుపుకోవాలన్నారు. డిజెలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. వినాయక మండపాల వద్ద రాత్రి 11 గంటలలోపే పూజాకార్యక్రమాలు చేసుకోవాలన్నారు. భక్తిపాటలతో కార్యక్రమాలు జరిపించుకోవాలన్నారు.ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు చూసుకోవాలన్నారు. నిమజ్జనం రోజున మధ్యాహ్నం 1గంటకే విగ్రహాలను కదిలించాలన్నారు. సాయంత్రం 6 గంటల లోపే నిమజ్జనం పూర్తి చేయాలన్నారు.మండలంలోని గ్రామాలలో 3వ రోజే వినాయకుని నిమజ్జనం చేసుకోవాలన్నారు. వినాయకమండపాల వద్ద విద్యుత్ షాక్ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.నిమజ్జనం చేసే ప్రదేశానికి చిన్నారులు, వృద్దులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.చిన్నపాటి గొడవలు జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. భక్తిభావంతో నిమజ్జనం చేసుకోవాలన్నారు. గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## జలజీవన్ మీషిన్ ద్వార అన్ని గ్రామాలకు తాగునీరు అందిస్తాం

– చిగిలి సంఘటనతో ముందుస్తు చర్యలు చేపడుతున్న ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు – నీటి ట్యాంక్‌ల నిర్మాణం కోసం తవ్విన గుంతలలో వర్షం నీరు – మోటర్లతో తోడివేస్తున్న ..



**గోనెగండ్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త :** జలజీవన్ మిషన్ పథకం ద్వార మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీరు అందిస్తామని పనులు వేగంగా జగురుతున్నాయని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి తెలిపారు.గోనెగండ్లతో పాటు పలు గ్రామాలలో రూ. 26.5కోట్లతో చేపడుతున్న జలజీవన్ మిషన్ పనులు అలాగే రూ.19.50 కోట్లతో చేపడుతున్న ఎంవీఎస్ స్కీం పనులు కూడా ఈ ఏడాది చివరికల్ల పూరి ఆవుతాయని దీంతో గోనెగండ్ల మండలంలోని 11 గ్రామాలకు ఎమ్మిగనూరు మండలంలోని 3గ్రామాలకు శాశ్వితంగా తాగునీరు సమస్య తీరుతుందన్నారు.ఇటీవల ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో ఇటీవల నీటి కుంటలో పడి ఆరు మంది విద్యార్థులు మృతి చెందిన సంఘటన జరిగింది.ఆ సంఘటనను గుర్తు చేసుకొని గోనెగండ్లలో ఓహెచ్ఆర్ ట్యాంక్ కోసంత తవ్విన గుంతలు ఇటీవల కురిసిన వర్షం నీటితో నిండిపోయాయి. దీంతో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ప్రమాదాలు పునరావృతం కాకుండా ముందుజాగ్రత్త చర్యలలో బాగంగా గుంటలలో నిలిచి ఉన్న వర్షంపు నీటిని శుక్రవారం మోటర్‌లతో నీటిని తోడివేసినట్లు తెలిపారు.

## నాటు సారా తయారీ,విక్రయాలు మానాలి

– జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్



**తుగ్గలి, ఆగష్టు 22, ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే నాటు సారా తయారీ మరియు అమ్మకాలు గిరిజనులు మానుకోవాలని కర్నూలు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూరరిండడెంట్ రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రోళ్ళపాడు తాండ గ్రామంలో నాటుసారా తయారీ వలన ప్రజలకు కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు నాటు సారా త్రాగడం వలన విష ప్రభావాలతతో ప్రాణాపాయం కలుగుతుందని, నాటుసారా తయారు చేసే వారి పూర్తి సమాచారం మావద్ద ఉందని కావున వెంటనే మానుకొని మీ పిల్లల భవిషత్తు కోసం ప్రత్యామ్నాయ ఉపాధి చూసుకోవాలని ఆయన తెలిపారు. సారా తయారికి బెల్లం సరఫరా చేసేవారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఎక్సైజ్ సి.ఐ.స్వర్ణలత, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున ఎక్సైజ్ ఎస్సైలు రాజేష్, తేజ, సిబ్బంది, గిరిజనులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు పోలీస్ పర్మిషన్ ఉండాలి



**చిప్పగిరి, ఆగస్టు, 22, ప్రభాతవార్త :** ఈనెల 27న జరిగే వినాయక చవితి పండుగ ఉత్సవాలకు పోలీస్ పర్మిషన్ కచ్చితంగా ఉండాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిప్పగిరి తదితర గ్రామాల్లో గ్రామస్తులకు వినాయక చవితి ఉత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు మాట్లాడుతూ, వినాయక చవితి విగ్రహాలను కూర్చోపెట్టే కమిటీ సభ్యులు పర్మిషన్ తో పాటు, ప్రభుత్వ లింకు నిబంధనలు పాటించాలన్నారు. డీజేలు సౌండ్ హెచ్చుతగ్గులు ఉంచి ప్రజలకు పబ్లిక్కు ఇబ్బందికరంగా ఉండకూడదు అన్నారు. నిమజ్జనంలో ఐకమత్యంతో కలిసిమెలిసి పండుగ జరుపుకోవాలన్నారు. కక్షలు కార్పన్యాలు గొడవలు అల్లర్లు సృష్టిస్తే తాట తీస్తానని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ఆదేశాల మేరకు, పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య ఆధ్వర్యంలో, ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలో ఉల్లంఘించకుండా పోలీసులకు సహకరించి పండుగను జరుపుకోవాలని ఎస్సై ఏపీ శ్రీనివాసులు ప్రజలకు సూచించారు. హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ భాషా, పోలీసులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన సదస్సు



**నంద్యాల టెక్కె, 22 ఆగస్టు, ప్రభాతవార్త:** నంద్యాల డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ హనుమన్న ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని తేజస్విని హోటల్‌లో యువతను మత్తులో ఉంచే నార్కొటిక్ డ్రగ్స్, యాంటీ బయోటిక్స్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అడిషనల్ ఎస్పీ ఎన్.యుగంధర్‌బాబు, డీఎంహెచ్ఓ డాక్టర్ ఆర్.వెంకటరమణ ముఖ్యఅతిథిలుగా పాల్గొని ప్రసంగించారు. మెడికల్ షాప్ యజమానులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి ఎన్ఆర్ఎక్స్ మందులు ఇవ్వరాదన్నారు. యువతకు మత్తును ఇచ్చే మందులు ఇవ్వరాదని ఎవరైనా వాటిని అడిగితే వారి వివరాల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని వీటిపై ఈగల్ టీం ఎప్పటికప్పుడు నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఐజీపీ ఆర్కే.రవికృష్ణ ఆధ్వర్యంలో ఈగల్ టీం ప్రారంభించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 100 టీమ్‌లతో ఆపరేషన్ గరుడ పేరుతో దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. నంద్యాలలో 10మెడికల్ షాపులపై దాడులు నిర్వహించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో కూడా దాడులు కొనసాగుతాయని తెలిపారు. మెడికల్ షాప్ యజమానులు వ్యాపార దృష్ట్యా కాకుండా సమాజంపై బాధ్యతగా ఉండి నంద్యాల జిల్లాలో ఎలాంటి కేసులు నమోదు కాకుండా సహకరించి నంద్యాలకు మంచి పేరు తీసుకోవాలని కోరారు. ఈసదస్సులో కర్నూలు డ్రగ్స్ ఏడీ రమాదేవి, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ జయరాముడు, కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ఈగల్ టీం, మెడికల్ ఏజెన్సీ యజమానులు, మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

## ఉల్లి పంట నష్ట పరిహారం నివేదికను ప్రభుత్వానికి పంపుతాం



**గోనెగండ్ల,ఆగస్టు,22,ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఉల్లి పంట దెబ్బతిన్న, కుళ్లిపోయిన రైతుల నివేదిక తయారు చేసి నష్ట పరిహారంకు ప్రభుత్వంకు నివేదిక పంపుతామని ఎమ్మిగనూరు ఉద్యానవన శాఖ అధికారిణి శ్రీవాణి అన్నారు.శుక్రవారం గోనెగండ్లకు చెందిన నల్లారెడ్డి అనే రైతు ఉల్లి పంటను పరిశీలించారు.ఇటీవల కురిసిన వర్షం కారణంగా ఉల్లి పంట కుళ్లిపోయిందని ఆయన అధికారికి తెలిపారు.తానురెండు ఎకరాలలో ఉల్లి పంటను సాగు చేసినట్లు పెట్టుబడి కింద దాదాపు రూ.2లక్షలు వచ్చిందని దిగుబడి కూడా చాల తక్కువ ఉందని,ఎకరంకు రెండు వందల బస్తాలు దాగుబడి రావాల్సి ఉండగా కేవలం 60 బస్తాలు మాత్రమే వచ్చిందని తెలిపారు.దీంతో ఉద్యానవన శాఖ అధికారిణి శ్రీవాణి స్పందించి పంటలోని మెలుకులవలను తెలిపారు.అలాగే ఉల్లి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేవిధంగా ప్రభుత్వంకు నివేదిక తయారు చేసి పంపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో షఫి పాల్గొన్నారు.

## మహిళా డైరీ సహకార సంఘం ఏర్పాటు

**ఆస్పరి,ఆగస్టు 22,ప్రభాతవార్త:** ఆస్పరి గ్రామంలో మహిళా డైరీ సహకార సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా డైరీ సహాయ సంచాలకులు డాక్టర్.భవాని శంకర్‌రెడ్డి, పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్.వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం స్తానిక పశు వైద్యశాలలో మహిళా రైతుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతు ఆవులు, గేదెలకు మేత దాన సంరక్షణ బాగా చూసుకోవడంవల్ల పాలు ఉత్పత్తి చెందిఎక్కవ ఇస్తాయన్నారు. పశువుల పెంపకానికిబ్యాంక్ ద్వారా సబ్సిడితో ఋణాలుకూడా ఇవ్వడం జరుగుతుందని, పాలు పోసే రైతులు సంఘంగా ఏర్పడడం వలన కలిగే లాభాలు, పాల ఉత్పత్తి పెరుగుదల, పాల నాణ్యత పాలలో కొవ్వశాతంపెరగడం వలన కలిగే ఉపయోగాలు వివరించారు. కర్నూలు డైరీ పశు వైద్యాధికారి డాక్టర్.శ్రీకాంత్‌రెడ్డి, విజయ డైరీ డాక్టర్.రమేష్, విజయ డైరీ మేనేజర్ శ్రీనివాసచారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ సంతోష్‌కుమార్, డాక్టర్.సావిత్రి, సిబ్బంది, మహిళా రైతులు పాల్గొన్నారు.

## వినాయకచవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

– ఎస్ఐ మారుతి



**హోలహర్వి, ఆగస్టు22, ప్రభాతవార్త;** వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి తీసుకోవాలని హోలహర్వి ఎస్ఐ మారుతి అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27వ తేదీన జరిగే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎవరైనా ఉత్సవాల్లో అసాంఘిక కార్యకలాపాలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా వినాయక మంటపాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏపై తప్పుడు ప్రచారాలు చేస్తే తాటతీస్తాం

**ఆత్మకూరు(వెలుగోడు),ఆగష్టు22,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిపై సోషల్ మీడియాలో వైసిపి పార్టీకి చెందిన నేతలు తప్పుడు ప్రచారాలతో అంతర్జాలంలో వైరల్ చేస్తూ నియోజకవర్గంలో కొందరు గిరిజన సంఘాల పేరుతో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే తాటతీయక తప్పదని ఎస్టీ సెల్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దుమావత్ స్వామినాయక్, నంద్యాల మార్కెట్‌యార్డు డైరెక్టర్ శ్రీశైలం నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షులు నాగరాజు నాయక్, సుగాలి హక్కుల పోరాట రాష్ట్ర నాయకులు టిడిపి సీనియర్ యువ నాయకులు ఆర్.రవీంద్రనాయక్, వెంకటేష్ నాయక్‌లు అన్నారు. శుక్రవారం వెలుగోడు పట్టణ కేంద్రంలో టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ గిరిజనుల ముసుగులో వైసిపిలో ఉన్న ఓ నాయకులారా వైసిపిలో ఎస్టీలను నియోజకవర్గంలో అనగతొక్కిన పార్టీకి మద్దతు తీస్తే మీ భవిష్యత్ చివరకు ఎలా ఉంటుందో అర్థం చేసుకోండి అన్నారు. గిరిజనులను చిన్న చూపు చూసి వర్గ విబేదాలు సృష్టించి అక్రమ కేసులు, దౌర్జన్యాలు పాల్పడిన పార్టీలకు మీరు ఎలా మద్దతు ఇస్తారని ప్రశ్నించారు. శ్రీశైలం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజన నాయకులకు ఎస్టీ సామాజిక వర్గానికి పెద్దపీత వేసిన చరిత్ర ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి దక్కిందని గుర్తు చేశారు. ఎంఎల్ఏ అభివృద్ధి చూస్తు ఓర్వలేక ఆయన అభివృద్ధిపై బురదచలె విదంగా తప్పుడు ప్రచారాలు సోషల్ మీడియలో పోస్టులు విరమించుకోక పోతే చర్యలు తీసుకోక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. శ్రీశైలం నియోజకవర్గంలో అందరిపై ప్రేమ అభిమానాలు చూపిస్తూ చెంచులు, గిరిజనులు, ఎస్సీ, ఎస్టీ, అన్ని సామాజిక వర్గాల ప్రజలను రాజకీయంగా, ఆర్థికంగా, స్వశక్తిగా ఎదిగే విదంగా స్వేచ్ఛను కల్పించిన నేత బుడ్డా రాజశేఖరరెడ్డి అని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో అనుబందమైన సంఘాలతో పనిచేస్తున్న గిరిజనులను ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన చరిత్ర ఆ పార్టీ నేతలకే దక్కిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో గిరిజనులపై జరిగిన దాడులను దృష్టిలో ఉంచుకొని గిరిజనులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంఎల్సి డ్రైవర్‌ను చంపి డోర్ డెలవరి చేసిన్నపుడు ఎక్కడా ఉన్నారు. సుగాలి ప్రీతి భాయి విషయంలో ఎక్కడా ధర్నా చేశారు. 2019 నుంచి 2024 వరకు గిరిజనులకు సబ్సీడి రుణాలు, అంబేద్కర్ విదేశీ, విద్యా ఎక్కడికి వెళ్లాయో చెప్పాలన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక వసతి గృహాలు ఏర్పాటు చేసి పవిత్రమైన గిరిజన మహిళలు, చెంచు సోదరమణిలతో తన చేతికి రాఖీ కట్టించుకోని తనకు అభిమానం చాటుకునే ప్రజానేత ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అని తెలియజేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్దిని చూసి ఓర్వలేక అటవీశాఖను అడ్డుపెట్టుకోని తప్పుడు ఆరోపణలు సోషల్ మీడియాలో పోస్టులు ఎంఎల్ఏపై చేస్తే గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తాట తీయకతప్పదని ఘాట్‌గా మీడియా ముఖంగా హెచ్చరికలు జారీ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు రమేష్ నాయక్, నాగస్వామి నాయక్, లలిత్ కుమార్ నాయక్, సురేష్ నాయక్, శివ నాయక్, నర్సనాయక్, మాల శివకుమార్, సురేష్ నాయక్, విజయ్ నాయక్, జయదుర్గ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగుల పెన్షన్లు తొలగించడం మానుకోవాలి

– సిపిఎం



**కొత్తపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త :** అనర్హులకు పెన్షన్ తొలగిస్తున్నామనే పేరుతో కొంతమంది అర్హులైన వికలాంగుల పెన్షన్లు కూడ అధికారులు తొలగిస్తున్నారని ఇలాంటి చర్యలను వెంటనే మానుకోని అర్హులైన వారందరికి పెన్షన్లు కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వియేసురత్నం, మండల కార్యదర్శి ఎస్ స్వాములు డిమాండ్ చేశారు. శు క్రవారం శివపురంలో వారు పర్యటించి తొలగించిన లబ్ధిదారుల వివరాలను సేకరించారు. ఈసందదర్బంగా వారు మాట్లాడుతూ శివపురం గ్రామంలో 9 మంది పెన్షన్లు తొలగించారని అందులో వద్దెమాను యాకోబుకు 80శాతం వైకల్యంతో పనిచేతకాక బాధపడుతుంటే అధికారులు సదరం క్యాంపులో సర్టిఫికెట్ కూడ మంజూరు చేశారన్నారు. ఏ పని చేతకాని అతనికి మంజూరు చేసిన రూ.6 వేల రూపాయల వికలాంగుల పెన్షన్ తొలగించారని ఇలాంటి వారి పట్ల అధికారులు పునరాలోచించి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో దాదాపు 422 మంది లబ్దిదారులు పెన్షన్ పొందుతున్నారని అనర్హుల పేరుతో దాదాపు 70 మందిని తొలగించినట్లు నోటీసులు ఇచ్చారన్నారు. అనర్హుల పెన్షన్లు తొలగిస్తే ఏవరికి అభ్యంతరం లేదు గానీ అనర్హుల పేరుతో అర్హులైన వారిని తొలగించడం సరికాదన్నారు. అర్హులైన వారందరికి పెన్షన్లు తొలగించకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అర్హులను తొలగిస్తే లబ్దిదారులతో కలిసి సిపిఎం పార్టీ అందోళన చేస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ సంజీవరాయుడు, దేవకుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్నస్వామివారి నిత్యాన్నదానానికి విరాళాలు అందజేత



**కౌతాళం, ఆగస్టు22, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో స్వామివారి నిత్యాన్నదానానికి డోన్‌కు చెందిన భక్తులు కె.వెంకటహర్ష వర్ధన్‌రెడ్డి మరియు శృతిలు శుక్రవారం రూ.1,00,116 విరాళంగా చెల్లించారు. డోన్‌వాసులు కె.వెంకటతరుణ్‌రెడ్డి, రచనరెడ్డి స్వామివారి నిత్యాన్న దానానికి రూ.1,00,116గా అందించారు. వారికి దేవస్థానం వారు స్వామివారి శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదములు, పూలమాలలు, బాండ్ పేపర్ ఇచ్చి దర్శనం కల్పించారు. వారు మాట్లాడుతూ స్వామివారి నిత్యాన్నదానానికి విరాళం అందించాలని మొక్కుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే అందించామన్నారు. మున్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. దేవస్థాన సీనియర్ అసిస్టెంట్ వి.కుమార్, శివన్నస్వామి పాల్గొన్నారు.

## దివ్యాంగులను సామాజిక సంక్షేమాభివృద్ధి ఫలాలకు అర్హులను చేయండి

– రాష్ట్ర డీఈఎఫ్ అధ్యక్షులు బి.సి.నాగరాజు, ఉపాధ్యక్షులు కమతం వెంకటేష్



**ఆదోనిలీగల్, ఆగస్టు22, ప్రభాతవార్త ;** దివ్యాంగులను సామాజిక సంక్షేమాభివృద్ధి ఫలాలకు అర్హులను చేయాలని రాష్ట్ర డీఈఎఫ్ అధ్యక్షులు బి.సి.నాగరాజు, ఉపాధ్యక్షులు కమతం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎం.శివశంకర్ అన్నారు. శుక్రవారం కర్నూలులోని జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం (డీఈఎఫ్) అధ్యక్షులు బి.సి.నాగరాజు, ఉపాధ్యక్షులు కమతం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎం.శివశంకర్‌లు జిల్లా కలెక్టర్‌ను, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడీని కలిసి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో దివ్యాంగుల సంక్షేమ పెన్షన్లకు సంబంధించి తీసుకున్న ప్రభుత్వ నిర్ణయంపై, అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు, కార్పొరేషన్ రుణాలు, ఇంటి పట్టాలు, అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థల్లో 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం 5 శాతం అమలు గూర్చి పలు అంశలపై సంబంధిత జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, దివ్యాంగుల ప్రభుత్వ సంక్షేమ శాఖ ఏడీ రాయిస్ ఫాతిమాలకు వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఈఎఫ్ కార్యవర్గ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలి

– హౌసింగ్ ఏఈ అనిరుద్‌బాబు



**దేవనకొండ, ఆగస్టు22, ప్రభాతవార్త;** మండలంలో పెండింగ్‌లో ఉన్న అడిషినల్ ఫైనాన్స్ అసిస్టెన్స్ (ఏఎఫ్ఏ) ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మించుకోవాలని హౌసింగ్ ఏఈ అనిరుద్‌బాబు సూచించారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మార్చి ఉగాదిన 2025 సంవత్సరం త్వరితగతిన ఇళ్లను నిర్మించుకునేందుకు ప్రోత్సాహంగా ప్రభుత్వం మండలంలోని 139 మంది లబ్ధిదారులకు బీఎల్‌కి రూ.15 వేలు, ఆర్ఎల్ స్టేజికి రూ.30 వేలు వారి ఖాతాల్లో జమ చేసినప్పటికీ ఇప్పటివరకు 23 మంది మాత్రమే ఇళ్లు నిర్మించుకున్నారన్నారు. మిగిలిన 116 మంది లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించుకోవాలని నోటీసులు కూడా జారీ చేశామన్నారు. ఇళ్లు నిర్మించుకోకపోతే ఏఎఫ్ఏ కింద వచ్చిన నిధులు తిరిగి చెల్లించాలన్నారు. అలాగే 2023 సంవత్సరంలో ముందస్తు అడ్వాన్స్ కింద బీఎల్ రూ.10 వేలు, ఎల్ఎల్ రూ.15 వేలు, ఆర్ఎల్ రూ.20 వేలు చెల్లించినప్పటికీ ఇంతవరకు ఏ ఒక్కరు కూడా ఇళ్లను నిర్మించుకోలేదన్నారు. ఇప్పటికైనా లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



**క్రిష్ణగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండల పరిదిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన శతాదిక వృద్ధురాలు బోయ వల్లె మాదమ్మ(115) శుక్రవారం మృతి చెందినారు. ఆమె భర్త కొన్నెళ్ల క్రితమే మరణించినాడు. మృతురాలు మాదమ్మకు 5మంది కుమారులు, 3కుమార్తెలు కాగా మనమలు,మనుమరాళ్లు కూడ వివాహాలు అయ్యాయి. అంతా కలిసి దాదాపు 80 మంది ఈమె కుటుంబసభ్యులుఉంటారు.అందరి పెళ్లిళ్లు చూసిన ఈమె మనిమనవళ్లతో ఆనందంగా గడిపేది. అనారోగ్య సమస్యలు తలెత్తడం వయొభారం తోడు కావడంతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



**క్రిష్ణగిరి, ఆగస్టు22, ప్రభాతవార్త :** వినాయక ఉత్సవాలను గ్రామాల్లో ప్రశాంతంగా జరుపుకోవాలి అని క్రిష్ణగిరి యస్.ఐ క్రిష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం రోజు మండలంలోని వినాయక ఉత్సవాలు జరిపే ఉత్సవ కమీటీసభ్యులు, గ్రామపెద్దలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు జరిపేవారు ఖచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. ఏవైనా గొడవలు జరిగితే ఉత్సవ కమీటీ సభ్యులు, గ్రామపెద్దలు చొరవ తీసుకోవాలన్నారు.గొడవలు జరిగితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఉత్సవాలు జరిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. రంగులు ఆడేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.

## దేవుని ఆవులను రోడ్లపై వదిలితే చర్యలు తప్పవు

: పంచాయతీ కార్యదర్శి రామక్రిష్ణ



**రుద్రవరం, ఆగస్టు 22, ప్రభాతవార్త :** దేవుని పేరు మీద వదిలిన ఆవులను రోడ్లపై వదిలితే సంబంధిత యజమానిపై చర్యలు తీసుకుంటామని రుద్రవరం మేజర్ గ్రామపంచాయతీ ఇంచార్జి కార్యదర్శి రామక్రిష్ణ తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ గ్రామంలో దేవుళ్ల పేరుతో సుమారు 30కి పైగా ఆవులు, దున్నపోతులు వదిలారన్నారు. ఈ ఆవులు, దున్నపోతులు పంటలపై దాడి చేసి నష్టపరుస్తున్నా యన్నారు. రోడ్లపై తిరుగుతూ ప్రజలను, వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. సంబంధిత ఆవుల యజమానులు ఖచ్చితంగా వాటి సంరక్షణ బాధ్యతను తీసుకుని ఇంటి దగ్గరే వాటిని కట్టివేసి ఉంచాలని దండోరా ద్వారా గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఇలా చేయని వారిపై పంచాయతీరాజ్‌చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని రామక్రిష్ణ తెలిపారు.

## ఐఓఆర్డీకి వికలాంగుల వినతిపత్రం



**కొలిమిగుండ్ల, ఆగష్టు 22, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం సిపిఎం పార్టీ మరియు ప్రజాసంఘాలు, వికలాంగులకు పెన్షన్ పాతపద్ధతినే కొనసాగించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. వికలాంగులకు సదరం క్యాంపుల్లో పూర్తిగా అన్యాయం జరుగుతుందని వికలాంగులకు పాత సదరం క్యాంపు సర్టిఫికెట్‌ను పరిగణలోకి తీసుకొని తొలగించిన వికలాంగులకు పెన్షన్ కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి టి దావీదు కోరారు. వికలాంగులకు పెన్షన్లు తొలగించడంతో వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వికలాంగులకు పెన్షన్లు కొనసాగించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగించే పరిస్థితి ఏర ్పడుతుందని ఈసందర ్భంగా వారు డిమాండ్ చేశారు. ఈసందర ్భంగా వారు ఈవోఆర్డీకి వినతిపత్రం సమర్పించారు. మద్దిలేటిరెడ్డి, వికలాంగులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌కు నామినేషన్ వేసిన నరవ దంపతులు !

: దేవస్థానం అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేత ...



**పెద్దకడబూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కు మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన టిడిపి నేత నరవ రమాకాంత్ రెడ్డి ఆయన సతీమణి మాజీ ఎంపీపీ నరవ శశిరేఖలు శుక్రవారం నామినేషన్ వేశారు నామినేషన్ పత్రాలను దేవస్థానం అధికారులకు అందజేశారు. ఇప్పటివరకు చైర్మన్ పదవి కోసం 11 దరఖాస్తులు వేశారని ఇంకా ఈనెల 27వ తేదీ వరకు నామినేషన్ గడవు ఉన్నట్లు ఈవో తెలిపారు. సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు టిడిపి నాయకులు మల్లికార్జున పాల్గొన్నారు.

## వినాయకమండపాలకు పోలీసులకు అనుమతి తప్పనిసరి



**ఆలూరు రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** బహిరంగప్రదేశాల్లో ఏర్పాటుచేసే వినాయకమండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఇందుకోసం ఎపి పోలీసుశాఖ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌ను అందుబాటులోనికి తెచ్చిందని ఆలూరు ఎస్ఐ మహబుబ్‌బాష తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ వెబ్‌సైట్‌లో సులభంగా దరఖాస్తు చేసి, సింగిల్ విండో సిస్టం ద్వారా వెంటనే అనుమతి పొందవచ్చునన్నారు. ఎటువంటి ఫీజు, రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ ఆన్‌లైన్ వ్యవస్థ ఉత్సవాలను సురక్షితంగా, పారదర్శకంగా నిర్వహించడానికి ఉద్దేశించబడిదన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత సంబంధిత పోలీసు అధికారి మండపాన్ని, స్థలాన్ని తనిఖీ చేసి నిబంధనలమేరకు ఉంటే నిరభ్యంతర పత్రాన్ని జారీచేస్తారన్నారు. క్యూఆర్ కోడ్ నిబంధనలు డౌన్‌లోడ్ చేసుకుని సంబంధత మండపానికి తప్పనిసరిగా అతికించాలని ఎస్ఐ మహబుబ్‌బాష తెలిపారు.

## శ్రీకాళికామాత అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఆళ్లగడ్డ, ఆగష్టు 22, ప్రభాతవార్తః** పట్టణంలోని విశ్వరూప నగర్‌లో వెలసిన శ్రీకాళికామాత అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర ్భంగా శ్రీకాళికామాత అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు విల్లనూరు చంద్రశేఖర్ ఆచారి విశేష పూజలు, శ్రీచక్ర పూజలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీకాళికామాత ఆలయ మహిళ కమిటీ అధ్యక్షురాలు దురుగడ్డ అనురాధ, ఉపాధ్యక్షురాలు సావిత్రమ్మ, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలి



**ఆదోని రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** వేరుశనగ పంట గ్రేడింగ్ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ ఆఫీస్ ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వేరుశనగ పంట గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని మార్కెట్ యార్డ్ లో మురుగునీటి కాలువలు కొత్తవి నిర్మించాలని, పైకప్పు నిర్మాణాలు చేపట్టి వేరుశనగ రైతులను(పంట) కాపాడాలని నిరసన తెలియజేసి, మార్కెట్ యార్డ్ కార్యదర్శి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా వేరుశనగ పంట గ్రేడింగ్ విధానం ఆదోనిలో కొనసాగడం దురదృష్టకరమని దీన్ని రద్దు చేయాలని అనేక దఫాలుగా రైతు సంఘం ఆందోళన చేశామన్నారు అయితే నేటి వరకు రద్దు చేయకపోవడం శోచనీయమన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు మాట్లాడారు ఇప్పటికైనా తక్షణం మార్కెట్ యార్డ్ లో మోలిక వసతులు కల్పించాలని గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని వర్షాల నుండి వేరుశెనగ (పంట) రైతులను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మార్కెట్ యార్డ్ కార్యదర్శి సోమవారం నుంచి గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, తిక్కన్న, సీఐటీయూ పట్టణఅధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, రైతు సంఘం నాయకులు హనుమంత్ రెడ్డి, మండల కార్యదర్శి వీరారెడ్డి, రైతు సంఘం నాయకులు ఉచ్చిరప్ప పాల్గొన్నారు.

## తొలగించిన వికలాంగుల పింఛన్లను వెంటనే మంజూరు చేయాలి



**పెద్దకడబూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండలంలో 26 గ్రామాల్లో తొలగించిన 156 వికలాంగుల పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వము వెంటనే మంజూరు చేసి వికలాంగులకు న్యాయం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న రైతు సంఘం నాయకులు వడ్ల పరమేష్ ఉప్పర ఈరన్న ఓబులేసు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం నందు ఏవో కౌసల్యకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము వికలాంగుల పింఛన్లను కోత విధించడం సరికాదని విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయాలని సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వంద శాతం అమలు చేయాలన్నారు పంచాయతీలకు 15 ఫైనాన్స్ నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు ప్రజా సమస్యల పరిష్కరించడంలో అధికారులు వేగం పెంచాలని కోరారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు చిప్పగిరి విద్యార్థులు ఎంపిక



**చిప్పగిరి, ఆగస్టు, 22, ప్రభాతవార్త :** విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని, శుక్రవారం కర్నూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలో రాష్ట్రస్థాయికి చిప్పగిరి విద్యార్థులు ఎంపికైనట్లు, చిప్పగిరి విజయ విఠల ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్,లు, యూసఫ్, చంద్రమోహన్ విలేకరులకు తెలిపారు. శుక్రవారం కర్నూల్ బి క్యాంపు బాలుర ప్రాథమిక ఉన్నత పాఠశాల, మైదానంలో నిర్వహించిన రోప్ స్కిప్పింగ్ పోటీలకు జిల్లాలోని అన్ని మండలాల నుండి విద్యార్థుల హాజరయ్యారు. జిల్లా రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ కార్యదర్శి రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. దీంతో చిప్పగిరి మండలం నుండి విజయ విట్టల ఇంగ్లీష్ మీడియం నుండి 8 మంది విద్యార్థులు హాజరై పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో అండర్ టెన్ లో, ఇద్దరు బాలికలు, ఒక బాలుడు ఎంపిక కాగా, అండర్ 12 లో, ఒక బాలిక, ఒక బాలుడు, స్కిప్పింగ్ పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈనెల 30, 31 తేదీలలో డోన్ పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు పాల్గొంటారన్నారు. జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన చిప్పగిరి విద్యార్థుల ప్రతిభ పై మండలంలోని విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## వినాయక చవితి పండుగకు తప్పనిసరిగా అనుమతులు

**హోళగుంద, ఆగస్టు 22, ప్రభాతవార్త :**



రానున్న వినాయక చవితి పండగకు వినాయకుని మండపాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని హోళగుంద మండల ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇంగలదహాల్, ఎండి హళ్లి, పెద్ద గోనెహాలు, హెబ్బటం తదితర గ్రామాలలో ఆయన ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి రాబోయే వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు కచ్చితంగా అనుమతులు తీసుకోవాలని, నియమ నిబంధనలు పాటించాలని ,తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసాతో విద్యార్థు అత్మవిశ్వాసం పెంపు-విశ్రాంత సీఈఓ

-పూర్వ విద్యార్థుల సంఘం సేవలు అభినందనీయం -తహసీల్దారు -ఇష్టంతో కష్టపడి చదివితే ఎంతటి లక్ష్యాన్నైన సాధించవచ్చు - ఎంపీడీఓ - ప్రతిభచాటిన పేద విద్యార్థులకు ఓసా అధ్వర్యంలో స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**వెలుగోడు, ఆగస్టు 22, ప్రభాతవార్త :**



వెలుగోడు పూర్వ విద్యార్థుల సంఘం(ఓసా) విద్యార్థుల్లో మనొధైర్యాని పెంచి వారిలో అత్మవిశ్వాసం పెంచి చదువుపై అసక్తి పెంచుతుందని విశ్రాంత సీఈఓ జయపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో ఓసా అధ్వర్యంలో విద్యార్థి ప్రోత్సాహక అభినందన సభను పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు మాలిక్‌ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు విద్యాబుద్ధులు చెప్పిఉపాధ్యాయులు, చదువులు నేర్చుకున్న విద్యార్థుల్లో స్వర్గస్తులైన వారి అత్మశాంతి కోసం రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. తహసీల్దారు శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఓసా తనవంతు కృషి చేస్తూ విద్యాభివృద్ధి కోసం ఎంతో పాటు పడుతుందని ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే ఇష్టంతో కష్టపడి చదివితే ఎంతటినైనా లక్ష్యాన్ని సాధించవచ్చునన్నారు. మండల విద్యాధికారి బ్రహ్మంనాయక్ మాట్లాడుతూ విద్యార్థులు గురువులు, తల్లిదండ్రులు, పెద్దవారిపట్ల గౌరవంగా మెలుగుతూ క్రమశిక్షణతో చదువుకుంటే సమాజం, జీవితంలో రాణిస్తారన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ప్రతిభ చాటిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాల్లో విభాగంగా 14మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.6వేల చొప్పున చెక్కులను పంపణీ చేశారు. అదే విధంగా వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో మోమిన్ ఫాతిమా, తెలుగు మీడియంలో వాసవి ప్రసన్న, ఉర్దూ మీడియంలో ఎస్ చాందినిలను ఒక్కొక్కరిని రూ.5వేల చెక్కులను అందజేశారు. అల్లే లక్ష్మమ్మ జ్ఞాపకార్థం కుమారు అల్లే వెంకటరామిరెడ్డి పేరు మీద పాఠశాల టాపర్ అమ్మాయికి రూ. 5వేల చెక్కును పంపిణీ చేశారు. విశ్రాంత స్వర్గీయులైన తెలుగు పండిట్ సీహెచ్ సుబ్బరాయుడు జ్ఞాపకార్థం శిష్యుడు ప్రసాద్‌రెడ్డి తెలుగు సబ్జెక్టులో టాపరుగా నిలిచిన అమ్మాయికి రూ.2500మెమొంటో, ఫాతిమాకి రూ.2వేలు, ఎస్ జాసిరకు రూ.1,500 చెక్కులను అందజేశారు. డాక్టర్ మద్దెల రామిరెడ్డి, శ్రీమతి మద్దెల రాములమ్మ గార్ల సహకరంతో పాఠశాల టాపర్ బాలికకు రూ. 5వేలు, అన్ని విభాగాలలో బెస్ట్‌గా నిలిచిన నాగమోహన్‌కు రూ.5వేల చెక్కును అందజేశారు. ఓసా అధ్యక్షులు గుర్రం రామలింగారెడ్డి, ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, కార్యదర్శి మక్బుల్ బాషా, సహాయ కార్యదర్శి నారాయణ, కోశాధికారి జమాల్‌సాహెబ్ గారి సుల్తాన్‌మోహిద్దీన్, సభ్యులు రొద్దా శ్రీకాంత్‌రెడ్డి, నసురుల్లాఖాన్, శ్రీనివాసులు, రాంపుల్లయ్య, అతావుల్ రహిమాన్, మొయినుద్దీన్, రవిశంకర్ శర్మ, ఉపాధ్యాయులు రామకృష్ణ, మహమ్మద్‌ఫైజుల్లా, తదితరులు ఓసా సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## టిడిపి పార్టీలో నేటి రాజకీయాలకు ఆదర్శంగా మహానంది రాజేంద్రారెడ్డి

: ఓటు బ్యాంకుతో పట్టున్న యువ నాయకత్వం : ఆనాటి నుంచి ఈనాటి వరకు బుడ్డా కుటుంబంతోనే రాజకీయ ప్రస్థానం : వెంకటాపురం గ్రామ సర్పంచ్‌గా ప్రజా సేవలో మహానంది కుటుంబం



**ఆత్మకూరు, ఆగష్టు22, ప్రభాతవార్త :** రాజకీయంలో పట్టున్న యువ నాయకత్వంతో టిడిపి పార్టీలో కీలక రాజకీయాలు కొనసాగిస్తూ నేటి రాజకీయాలలో యువత తరానికి ఆదర్శంగా నిలచి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో ఆ కుటుంబంతోనే రాజకీయాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్ష పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో టిడిపి పార్టీ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందారు. గ్రామ ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలో రాజకీయ ప్రముఖ నేతలో తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గంలో 2022-23 సంవత్సరంలో అప్పటి మాజీ ఎంఎల్ఏ స్వర్గీయ బుడ్డా సీతరామిరెడ్డితో కలసి మొదటిసారిగా రాజకీయాలోకి అడుగు పెట్టారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు బుడ్డా కుటుంబంతోనే రాజకీయాలు కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి పార్టీలో కీలకంగా వ్యవహరించి పార్టీ గెలుపుకు కృషి చేశారు. మహనంది రాజేంద్రారెడ్డి యువ రాజకీయంతో ఆయన సతిమణి గ్రామ సర్పంచ్ మహానంది గంగాదేవి మహిళలకు ఆదర్శంగా నిలిచారు. నియోజకవర్గంలో టిడిపి పార్టీలో మహిళ శక్తి కార్యక్రమాలు ఉత్సహంగా చేపట్టారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయాలో కీలక రాజకీయాలు చేపడుతున్న నేపథ్యంలో నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా మండలం నందికొట్కూరులో టిడిపి అబ్జర్వర్‌గా, క్లస్టర్ ఇంచార్జీగా కొనసాగించారు. గ్రామ శ్రేయొస్సు కోసం పాటుపడుతూ వైసిపి పార్టీని లెక్కచేయకుండా ఐదు సంవత్సరాలుగా వైసిపి పాలనలో ఎదురులేని టిడిపి యువ నాయకత్వంగా రాజకీయాలు చేపట్టి టిడిపి పార్టీలో నేటి యువతరానికి మహనంది రాజేంద్రారెడ్డి ఆదర్శంగా నిలిచారు.



## నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో మెరిసిన డాక్టర్ కే తనూజ



**కర్నూలు విద్య, ఆగష్టు 22, ప్రభాతవార్తః** ఇటీవల నిర్వహించిన నీట్ పీజీ ప్రవేశపరీక్షలో కర్నూలు మెడికల్ కళాశాలకు చెందిన డాక్టర్ కుశినేని తనూజ ప్రతిభను కనబరిచారు. కర్నూలు జిల్లా సీనియర్ జర్నలిస్టు కుసినేని గిడ్డయ్య, సావిత్రి దంపతులకు నాల్గవ సంతానంగా జన్మించిన కుసినేని తనూజ ఐదవ తరగతి వరకు గూడూరు పట్టణంలో జ్యోతి హైస్కూల్‌లో, పదవతరగతి వరకు గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి పదవతరగతిలో అత్యధిక మార్కులు దక్కించుకునందుకు అప్పట్లో రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతిలో నిర్వహించిన ప్రతిభా అవార్డు ప్రధానోత్సవకార్యక్రమంలో జిల్లా నుంచి మొదటిస్థానంలో నిలిచి ముఖ్ యమంత్రి నుంచి అవార్డు అందుకున్నారు. నగరంలోని అనంతరం నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించారు. ఐదు సంవత్సరాల క్రితం నిర్వహించిన నీట్ పీజీ ప్రవేశ పరీక్షను జాతీయస్థాయిలో నిర్వహించగా ఈపరీక్షల్లో 573 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 6670 ర్యాంకు దక్కించుకున్నారు. జాతీయస్థాయిలో ఈర్యాంకు రావడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు బంధువులు, పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఏడాది ఈనెల 3న ఒకే సెషన్స్‌లో జాతీయస్థాయిలో పరీక్షలు నిర్వహించారు. దీంతో దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలు రాసిన విద్యార్థులు హార్షం వ్యక్తం చేస్తున్నారు. అందరికి వారి ప్రతిభ ఆధారంగా మార్కులు రావడంతో ఈవిధానాన్ని అమోదిస్తు సర్వత్ర హార్షం వ్యక్తం అవుతుంది. కాగ నీట్ పీజీ ప్రవేశపరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి జాతీయస్థాయిలో 50 శాతం కోటా కింద మెడికల్ పీజీ సీట్లు భర్తీచేస్తున్నారు. ఆ తరువాత రాష్ట్ర కోటాలో పీజీ మెడికల్ సీట్లను కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. కాగ తాను ఈస్థాయికి ఎదగడానికి కారకులైన తల్లిదండ్రులు, గురువులు సహకరించిన బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. పీజీలో సీటు సాధించి పేదలకు సేవా చేయాలన్నది తన లక్ష్యమని ఆమె తెలిపారు.

## మహిళలకు 50 శాతం సబ్సిడీతో కుట్టు మిషన్లు పంపిణీ

– మహిళలు ఆర్థికంగా రాణించాలి – అక్షిత చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివి – మాజీ ఎంపీటీసీ రామారావునాయుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్లయ్య



**దేవనకొండ, ఆగస్టు22, ప్రభాతవార్త;** మండలంలోని అలారుదిన్నె గ్రామంలో అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణతో పాటు 50 శాతం సబ్సిడీతో మహిళలకు శుక్రవారం కుట్టుమిషన్లు అందించారు. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, ఆలూరు నియోజకవర్గ టీడీపీ నాయకురాలు వైకుంఠం జ్యోతి, దేవనకొండ టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ రామారావునాయుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్లయ్య మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఉచిత కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఆర్థికంగా రాణించాలన్నారు. అక్షిత చారిటబుల్ ట్రస్ట్ మహిళల సంక్షేమానికి ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. అక్షిత చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివన్నారు. అక్షిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామాంజనేయులు, ప్రాజెక్టు డైరెక్టర్ మహేష్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్షులు మల్లేపల్లి రంగడు పాల్గొన్నారు.

## రెగ్యులర్ వైద్య అధికారిగా డాక్టర్.కె.రోజారమణి



**తుగ్గలి, ఆగష్టు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యులర్ వైద్య అధికారిగా డాక్టర్.కె.రోజారమణి శుక్రవారం పదవి భాధ్యతలు స్వీకరించారు. గతంలో తుగ్గలి వైద్యాధికారిగా పని చేస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉన్నత చదువుల కోసం సెలవుపై వెళ్ళారు.దీంతో ప్రభుత్వం ఆయన స్థానంలో రోజారమణి నియమితులయ్యారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు ఈ ప్రాంత ప్రజలకు వైద్య సౌకర్యాలు అంధించేందుకు తాను కృషిచేస్తానని, ప్రజలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు పొందేందుకు చొరవ చూపాలన్నారు

# గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు

– మట్టి విగ్రహాలపై ప్రజలకు అవగాహన కల్పించండి

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల టెక్కె, 22 ఆగస్టు, ప్రభాతవార్త: గణేష ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గణపతి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాతో కలిసి సంబంధిత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ రాజకుమారి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా నిర్వహించాలి. నంద్యాల చిన్న చెరువులో నిమజ్జనం కార్యక్రమం ఏర్పాటు చేసినందున అక్కడ 5నిమజ్జన పాయింట్స్ ఏర్పాటు చేయడంతో పాటు బండ్ పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రదేశాలలో సరిపడా లైటింగ్ ఉండేలా చూడాలని, రహదారుల్లో పాట్ హోల్స్ లేకుండా చర్యలు



తీసుకోవాలని, నిమజ్జన పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే నిమజ్జన ప్రాంతాల్లో మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని, నిమజ్జన సమయంలో ఆర్టీసీ బస్సులను నియంత్రిచేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, అధిక వర్షాల కారణంగా నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున నీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ అధిరాజ్ సింగ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవ నిర్వాహకులు విగ్రహాల ఏర్పాటుకు గణేష్ ఉత్సవ.నెట్‌లో నమోదు చేసుకోవడం ద్వారా సింగిల్ విండో అనుమతులు ఇవ్వడం జరుగుతోందన్నారు. పెద్ద డీజేల ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని, జేసీబీ, క్రేన్స్ సరిపడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాని ఎస్పీ అధికారులను ఆదేశించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకున్ని పూజిద్దాం-పర్యావరణాన్ని రక్షిద్దాం అనే జ్యూట్ బ్యాగ్స్‌ను జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆవిష్కరించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ, డీఆరక్ష రామునాయక్, ఏఎస్పీ మంద జావలి ఆల్ఫోన్స్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులకు అనర్హులుగా నోటీసులివ్వడం అత్యంత దారుణం

: ఆలూరు ఎంఎల్ఏ బుసినేవిరుపాక్షి

ఆలూరు రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త అర్హులుగా ఉన్న వికలాంగ పెన్షన్లకు సంబంధించి అనర్హులుగా నోటీసులు ఇవ్వడం దారుణమని ఆలూరు ఎంఎల్ఏ బుసినే విరుపాక్షి అన్నారను. నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో వికలాంగుల పెన్షన్ తొలగింపుపై అంబేడ్కర్ సర్కిల్ వద్ద శుక్రవారం నిర్వహిచిన ధర్నాకు ఎంఎల్ఏ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సాక్షాత్తూ అసెంబ్లీస్పీకర్ అయ్యన్నపాత్రుడు వికలాంగుల పెన్షన్ తీసివేయండి అనడం దుర్మార్గమని అన్నారు. వికలాంగులకు పెన్షన్ నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరు తమకు పెన్షన్ రాకపోతే ఆత్మహత్య చేసుకుంటామని చెబుతుండటం బాధాకరమన్నారు. పెన్షన్ పెంచమని అడుగలేదని, అందరితో పాటు తమకు రూ.4వేలు అందించిన చాలని వికలాంగులు అంటున్నారన్నారు. తొలగించిన పెన్షన్‌ను ఇచ్చేవరకు వికలాంగుల తరపున పోరాడుతానని స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఎల్లకాలం ఉండదని, రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధిచెబుతారని హెచ్చరించారు. వికలాంగుల తరపున నిరాహారదీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. తొలగించిన పెన్షన్ పునరుద్ధరించికపోతే వికలాంగులతో కలిసి జిల్లా కలెక్టరు కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎంఎల్ఏ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్, జెడ్పిటిసి, ఎంపిపి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు, జిల్లా కార్యవర్గసభ్యులు, తాలుకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గసభ్యులు, వైస్ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో కన్వీనర్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సర్టిఫికెట్ వెరిఫికేషన్

: కానిస్టేబుల్ ఉద్యోగాలు ప్రక్రియ

కర్నూలు, ఆగస్టు 22, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ పోలీసు పెరేడ్ గ్రౌండ్లో స్టైఫండరీ క్యారెట్ ట్రైనీ కానిస్టేబుళ్ళ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో ఎంపికైన పురుష, స్త్రీ అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనున్నారు. ఈనెల 25వ తేదీన సివిల్ కానిస్టేబుల్ అభ్యర్థులకు, 26 వ తేదీన ఎపిఎస్పీ కానిస్టేబుల్ అభ్యర్థులకు వెరిఫికేషన్ జరగనుంది. కర్నూలు జిల్లా కేంద్రంలోని కొండారెడ్డి బురుజు దగ్గర ఉన్న జిల్లా పోలీస్ కార్యాలయం లో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్పుడు అప్లికేషన్ తో జతపర్చిన అన్ని ధృవ పత్రాలు తీసుకురావాలి. ఒరిజినల్ సర్టిఫికేట్స్ తీసుకురావాలి. గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన 3 సెట్ల జిరాక్స్ కాపీలు. నాలుగు పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు తీసుకుని రావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# లక్ష్యాలను సాధించాలి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై సమీక్ష : జిల్లా కలెక్టర్

కర్నూలు, ఆగస్టు 22, ప్రభాతవార్త : వివిధ శాఖల అభివృద్ధికి సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్ర వారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 202526 ఆర్థిక సంవత్సరం కు సంబంధించి వివిధ శాఖల కు నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ ల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఆ యా శాఖల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ఆధారంగానే కలెక్టర్ల కాన్ఫరెన్స్, జిల్లా స్థాయి సమీక్ష, మండల స్థాయి సమీక్షలు ఉంటాయన్నారు...ఆయా శాఖల హెడ్ ఆఫీస్



నుండి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను జిల్లా లక్ష్యాలను కేటాయించారన్నారు.. ఈ లక్ష్యాలను మండలాలకు కూడా విభజించి వాటిని సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.. అదే విధంగా 2023 24, 202425 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి సాధించిన లక్ష్యాల వివరాలను కూడా పొందుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, ఏపీ ఎంఐపీ, హార్టికల్చర్ కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలపై కలెక్టర్ సమీక్షించారు.. అన్ని శాఖలు మండలాల వారీగా లక్ష్యాలు కేటాయించి, నివేదికను అందచేసి ఆమోదం పొందాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ హిమా ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, డ్వామా పిడి వెంకటరమణయ్య, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరుకుంద ఈరన్నస్వామివారి హుండీ లెక్కింపు

– 9 రోజుల హుండీ ఆదాయం రూ.1,08,04,708



కౌతాళం, ఆగస్టు22, ప్రభాతవార్త; మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామివారి ఆలయంలో దేవస్థానం డిప్యూటీ కమిషనర్ కె.వాణి ఆధ్వర్యంలో శుక్రవారం హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ సందర్భంగా దేవస్థానం డిప్యూటీ కమిషనర్ కె.వాణి మాట్లాడుతూ 9 రోజుల హుండీ ఆదాయం రూ.1,08,04,708 వచ్చిందని, బంగారు 1 గ్రాము 950 మి.గ్రా., సిల్వర్ 22 కేజీల 500 గ్రాములుగా వచ్చిందన్నారు. శ్రావణమాసం ముగింపు సందర్భంగా హుండీ ఆదాయం లెక్కించినట్లు చెప్పారు. శ్రావణమాస ఉత్సవాలను భక్తులు, అన్నిశాఖల అధికారుల సహకారంతో విజయవంతం చేయడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి బి.సుధాకర్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్, దేవస్థా పర్యవేక్షకులు, అర్చకులు, ఇతర సిబ్బంది, ఇండియన్ బ్యాంక్ ఆదోని సిబ్బంది, శ్రీ భ్రమరాంబ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గం ప్రమాణస్వీకారం



జూపాడుబంగ్లా, ఆగస్టు 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని 80-బన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార చైర్మన్ పిక్కిలి శ్రీనువాసులు, కార్యవర్గ సభ్యులు తిరుపతిరెడ్డి, పసుపుల శేఖర్ పాలక వర్గం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిధులుగా శాసనసభ్యులు గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి పాల్గొనగా వారికి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని, పార్టీ కోసం కష్టపడ్డ వారిని అధిష్టానం గుర్తిసు ఒదని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని, మిడుతూరు మండలం ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పూర్తి స్థాయిలో నివేదిక తయారు అవుతుందని మండల ప్రజల కోరిక నెరవేబోతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బాలమద్దిలేటి, మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి నాయకులు మాండ్ర శివానందరెడ్డి, వెంకటరామిరెడ్డి, నారాయణరెడ్డి, పెద్దన్న, రవికుమార్, రవికాంత్, వేణుగోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, శివరామిరెడ్డి, జనసేన నాయకులు రవికుమార్, బిజెపి నాయకులు దామోదర్‌రెడ్డి, స్తానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రగ్బీ క్రీడా మనదేశంతో పాటు రాష్ట్రంలో ఇటీవలే ప్రారంభమైంది

– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు విద్య, ఆగస్టు 22, ప్రభాతవార్త: రగ్బీ క్రీడా మనదేశంతో పాటు రాష్ట్రంలో ఇటీవలే ప్రారంభమయిందని ఇలాంటి క్రీడల్లో పోటీ తక్కువగా ఉన్న నేపథ్యంలో క్రీడాకారులు వాటిలో పాల్గొని ప్రతిభ కనబరచడం ద్వారా మంచి గుర్తింపు పొందవచ్చని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈనెల 9,10 తేదిల్లో బిహార్ రాష్ట్రంలో జరిగిన ఏషియా అండర్-20 ఏషియన్ రగ్బీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిని అక్షయను శాలువ కప్పి సన్మానించి టీజీ వెంకటేష్ ఆమెకు నగదు ప్రొత్సాహక బహుమతి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంస్యపథకం సాధించడం ద్వారా అక్షయ ఆంధ్రరాష్ట్ర పేరు, ప్రతిష్టలను పెంచింద




న్నారు. క్రీడాకారిని అక్షయ మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని రాజ్యసభ మాజీ సభ్యలు టీజీ వెంకటేష్ అకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీత అక్షయ మాట్లాడుతూ తన ప్రతిభ గుర్తించి తనను అభినందించిన రాజ్యసభ టీజీ వెంకటేష్‌ను ధన్యవాదాలు తెలిపారు. ఆయన ఆశీస్సులతో మరిన్ని విజయాలు సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రగ్బీ క్రీడాసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి సురేంద్ర, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నాయకుడు చిన్న సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ డ్రగ్స్ మరియు యాంటీబయోటిక్స్ వినియోగంపై అవగాహన



నంద్యాల హాస్పటల్, ఆగష్టు 22, ప్రభాతవార్త: పట్టణం కేంద్రంలలోని తేజస్విని హోటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు నంద్యాల డ్రగ్స్ ఇన్స్‌ఫెక్టర్ హనుమన్న ఆధ్వర్యంఓల నార్కోటిక్ డ్రగ్స్ మరియు యాంటీబయోటిక్స్ వినియోగంపై అవగాహన సదస్సు నర్విహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా నంద్యాల అడిషనల్ ఎస్పీ ఎన్.యుగంధర్‌బాబు పాల్గొనా న్నరు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మెడికల్ షాప్ యజమానులు డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా రోగులకు మందుల ఇవ్వరాదని, యువతకు మత్తును ఇచ్చే మందులు ఇవ్వరాదని అలా అడిగిన వారి విరాలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వీటిపై ఈగల్ టీమ్ మరియు పోలీసులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి గమనిస్తారని తెలిపారు. ఈగల్ ఐజిపి ఆకే రవికృష్ణ ఆధ్వర్యంలో ఈగల్ టీం మొదలు పెట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 100 టీమ్‌లతో ఆపరేషన్ గరుడ అనే పేరుతో మెడికల్ షాప్‌లపైన రైడ్ చేస్తారన్నారు. అందులో భాగంగా నంద్యాల జిల్లాలోని సుమారు 10 మెడికల్ షాపులపై రైడ్ చేసి కొన్ని రకాల ఎన్ఆర్ఎక్స మందుల అమ్మకంపైన హెచ్1రెజిష్టర్ ఓటిసి సేల్స్ మరిన్న వెయిలేషన్స్ పైన కేసులు నమోదు చేశారని, ముందు రోజుల్లో కూడా ఆపరేషన్ గరుడ 2.0 ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ డిఎం హెచ్ ఓ డా.కె.వెంకటరమణ, కర్నూలు డ్రగ్స్ ఏడి రమాదేవి, కర్నూలు డ్రగ్స్ ఇన్స్‌ఫెక్టర్ జయరాముడు, అన్ని మెడికల్ ఏజెన్సీ యజమానులు,, కెమిస్ట్ మరియు డ్రగ్గిస్టులుమరియు మెడికల్ షాపు యజమాను హాజరయ్యారు.

# తొలగించిన వికలాంగుల ఫించన్‌లను పునరుద్దరించాలి

–పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



వెల్దుర్తి, ఆగస్టు22, ప్రభాతవార్త సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ పేరుతో కూటమి ప్రభుత్వం తొలగించిన వికలాంగుల ఫించన్‌లు పునర్దురించాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. ఈ సందర్బంగా శుక్రవారం ఆమె తన స్వగృహంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది దివ్యాంగుల పింఛన్‌లను రద్దు చేసిందని సెప్టెంబర్ నెల నుంచి ఫించన్‌లను ఇవ్వడం లేదని వారికి నోటీసులు జారీ చేశారన్నారు. అంగవైకల్యం ఎక్కువగా ఉన్న, మాటలు రాని మూగ వారు కళ్లెదుట కనిపిసు_్తన్న వారికి డాక్టర్లచేత వైకల్యం తక్కువగా ఉన్నట్లు సర్టిఫికెట్‌లు ఎలా ఇస్తా_రని ఆమె ప్రశ్నించారు. మానవతా దృక్పథంతో ఒకసారి ఆలోచించాలన్నారు. ఈ ఫించన్‌లతోనే చాలా కుటుంబాలు జీవనం సాగిసు_్తన్నాయన్నారు. తొలగించిన ఫించన్లన్నీ పునరుద్దరించకపోతే తాము వైఎస్సార్సీపీ తరపున దివ్యాంగుల తరపున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సి డి 4.O క్యాన్సర్ వ్యాధి పై వైద్య అధికారులకు శిక్షణ

కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 22 ప్రభాతవార్త: ప్రభుత్వ మెడికల్ కాలేజీ లెక్చరర్ గ్యాలరీలో అసంక్రమిక వ్యాధుల ఎన్‌సిడి 4.0 క్యాన్సర్ వ్యాధి నివారణపై పట్టణ /ప్రాథమైక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమము నిర్వహించినారు. అనంతరం మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్.చిట్టినరసమ్మ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం వలన ఈ వ్యాధిబారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని అన్నారు.క్యాన్సర్ ను తొలి దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే ఈ వ్యాధిని నియంత్రించవచ్చునని అన్నారు. స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్.ప్రకాష్ మాట్లాడుతూ క్యాన్సర్ ప్రారంభ దశలోనే గుర్తిస్తే దాని నుంచి బయట పడవచ్చునని ,తీవ్రంగా ముదరకముందే వైద్యం తీసుకుంటే మళ్ళీ సాధారణ జీవితం గడపవచ్చునని అన్నారు క్యాన్సర్ వచ్చేది ఒక వ్యక్తికే అయినా కుటుంబాన్నంత బాధిస్తుందని తెలిపారు.క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నవారిని కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రికి ప్రతి మంగళవారం,గురువారం ఓపి నంబర్ 222కు పంపాలని తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్..శాంతికళ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై ఎన్నో అపోహలు ఉన్నాయని,వాటన్నింటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించినారు. మానవ శరీరంలో గోళ్ళకు,




వెంట్రుకలకు తప్ప మిగిలిన అన్నీ భాగాలకు క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని తెలిపారు. శరీరంలో ఉండే కణజాలం తన రూపాన్ని మార్చుకొని విస్తృతంగా పెరగడాన్ని క్యాన్సర్ అని అంటారు,శరీరంలో ఏభాగానికైనా క్యాన్సర్ రావచ్చునని అన్నారు,అనంతరం హెచ్ఓడి లు డాక్టర్.సుధారాణి గారు,సింతీయ శుభప్రద క్యాన్సర్ వ్యాధిపై సూచనలు చేశారు.. డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్.శ్రీరాములు మాట్లాడుతూ మారిన జీవన శైలి ,ఆహారపు అలవాట్లు,తగిన శరీరక శ్రమ లేకపోవడం కారణంగా రోజురోజుకూ పెరిగిపోతుందన్నారు, ప్రస్తుత సమాజంలో మనిషియాంత్రిక జీవనానికి అలవాటు పడుతున్న పరిస్థితుల్లో శారీరక,మానసిక ఒత్తిల కారణంగా అనేక రోగాల బారిన పడుతున్నారని తెలిపారు రాష్ట్రీయ బాలస్వాస్త్య కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్.మహేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ క్యాన్సర్ సంబంధిత వ్యాధుల రోగులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ శిక్షణ ఎన్తో ఉపయోగ పడుతుందని తెలిపారు. డాక్టర్.విజయ భాస్కర్,డాక్టర్,మంజుషా, వైద్యులు వెంకట సుబ్బ నాగరాజు గారు వివిధ విభగాలకు వచ్చే క్యాన్సర్ గురించి వివరించినారు, క్యాన్సర్ ను ఎలా గుర్తించాలి,ఏ లక్షణాల ద్వారా తెలుసుకోవాలనే విషయాన్ని వైద్యులకు వివరంగా పిపిటి ద్వారా వివరించినారు. ఈ కార్యక్రమంలోసంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్.రఘు , డెమో శ్రీనివాసులు ,డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్య విద్యా భోదకురాలు పద్మావతి ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్,ఎన్‌సిడి ఎపిడమలజిస్ట్ వేణుగోపాల్, ఆర్‌కేఎస్‌కే కన్సల్టెంట్ మల్లికార్జున,ఫైనాన్స్ కన్సల్టెంట్ అరుణ మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు

# ఎంఎల్ఏ బుడ్డాపై కేసులు పెట్టడం సరికాదు

శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు22, ప్రభాతవార్త శ్రీశైలం నియేజకవర్గం ఎంఎల్ఏ బుడ్డారాజశేఖర్‌రెడ్డిపై అటవీశాఖ వారు ఇచ్చిన పిర్యాదుపై కేసులు పెట్టడం సరికాదని శ్రీశైలం మండలం టిడిపి ఆధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,ప్రదాన కార్యదర్శి నాగేళ్ల సురేష్‌లు సంయుక్తంగా ఖండించారు.ఈక్రమంలో శుక్రవారంనాడు సుండిపెంట తేదేపా కార్యలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా అధ్యక్ష్య,ఫ్రధానకార్యదర్శులు మాట్లాడుతూ శ్రీశైలం మండలం అబివృద్దికి అటవీశాఖ వారు అడ్డుపడడం జరుగుతుందని వ్యాక్యనించారు.అటవిశాఖ అధికారులను కొట్టేడని ఎమ్మేల్యేపై కేసులు బనాయించడం సమంజసం కాదని చెప్పారు.శ్రీశైలంలో జరిగిన అబివృద్దిని చూపించేందుకు అటవిశాఖ వారిని వెంటబెట్టుకోని రావడం జరిగిందని అన్నారు.కాగా అటవీశాఖ అధికారులు చేసిన తప్పులు ఎక్కడ ఏమే ్మల్యే బయటకు తీస్తారన్న భయంతోనే తప్పుడు కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు.శ్రీశైలం పరిదిలో అటవిశాఖవారి దౌర్జాన్యాలు ఎక్కువైనాని చెప్పారు.కావున ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు అటవీశాఖ అదికారులు ఇక్కడ వ్యవహారిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని వారు కోరారు.



# అవార్డు గ్రహీత సి.ఐ. సుబ్రమణ్యం కు సన్మానం



నందికొట్కూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త: ఉత్తమ పోలీసు అవార్డు గ్రహీత నందికొట్కూరురూరల్ టి.సుబ్ర మణ్యంను సిపిఐ (ఎంఎల్) లిబ రేషన్ పార్టీ ఆధ్వర్యంలో ధుశ్శాలు వతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్తానిక కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో విధినిర్వహణలో అంకితభావంతో ప్రజలకు సేవలు అందించిన రూరల్ సి.ఐ.రాష్ట్ర మంత్రి, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాలు అందుకోవడం హర్షణీయమని ఆయన తెలిపారు. నాయకులు వేల్పుల ఏసన్న, నరసింహులు, బి.రామకృష్ణ, షేక్షావలి, సోమప్ప, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు,.

# వినాయక ఉత్సవాల నిర్వహణకు నియమాలు తప్పనిసరి

– డిఎస్పీ కె ప్రమోద్



ఆళ్లగడ్డ, ఆగష్టు 22, ప్రభాతవార్త: ఈనెల 27వ తేది వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో పందిర్లు, మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించుటకు ముందస్తు పోలీసు అనుమతి పొంది నియమ నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అనుమతి ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా ఉత్సవ కమిటీలు సింగిల్ విండో సిస్టం ద్వారా వెబ్‌సైట్‌లోకి వెళ్లి తమ మొబైల్ నంబరుతో ఓటిపి ద్వారా లాగిన్ అయి అప్లికేషన్ సబ్మిట్ చేయాలన్నారు. పోలీసులు వెరిఫై చేసిన తరువాత క్యూఆర్ కోడ్ డౌన్‌లోడ్ చేసి మండపం వద్ద అతికించాలని తెలిపారు. కనీసం ఐదు మంది సభ్యులతో కమిటీ ఏర్పడి, వారి గుర్తింపు కార్డులు నకలులు పోలీసులకు చూపించి అనుమతి పొందాలన్నారు. ఫైర్, విద్యుత్ శాఖల అనుమతులు తీసుకోవాలని మండపాలలో ఇసుక, నీటి బిందెలు సిద్దంగా ఉంచాలన్నారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం రోజుల సంఖ్య, నిమజ్జనం తేది, సమయం, మార్గం వివరాలు తప్పనిసరి తెలియజేయాలన్నారు. పందిళ్లు, మండపాలు రహదారులపైఏరా ్వటు చేయరాదనీ ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే బ్యానర్లు, ఫ్లెక్సీలు పెట్టరాదన్నారు. అలాగే ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలు వ్యతిరేక నినాదాలు చేయరాదని అసభ్యప్రదర్శనలు, మద్యం మత్తు పదార్థాలు వాడరాదన్నారు. డీజే సిస్టం, పేలుడు పదార్థాలు పోలీసుల అనుమతిలేనిది వాడరాదని నిమజ్జనం కోసం ఉపయోగించే వాహనం మంచి స్థితిలో ఉండాలని , లైసెన్స్ ఉన్న డ్రైవర్ తప్పనిసరి అని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా పూర్తి బాధ్యత నిర్వాహకులదే అన్నారు.

# వినాయక మండపాల విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



నందికొట్కూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త: ఈ నెల 27న వినాయక చవితి సంధర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ డిఈఈ శ్రీనువాసులు తెలిపారు, శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు విద్యుత్‌లైన్ల సమీపంలో మరియు విద్యుత్ లైన్ కింద వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయకూడదు, అత్యంత ఎత్తైన విగ్రహాలు విద్యుత్ లైన్ కింద తీసుకువెళ్ళే కమిటీ నిర్వాహకులు సొంత నిర్ణయాలు తీసుకొని ప్రమాదాలకు గురి కావద్దని, విగ్రహాల ఎత్తును రాష్ట్ర ప్రభుత్వ నియమ నిభంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ సౌకర్యం కొరకు విద్యుత్ చార్జీల నిమిత్తం తగిన రుసుము చెల్లించాలని డిఈఈ సూచించారు.